ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 16 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 110 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పరిశ్రమలకు త్వరలో హరిత ఇంధనం

సింగిల్ టైమ్ సెటిల్‌మెంట్‌గా విద్యుత్ బిల్లుల పరిష్కారం

ఎఫ్‌టీసీసీఐ నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో భట్టి



## ముగిసిన శుభాంశు రోదసీయాత్ర

### క్షేమంగా భూమ్మీదకు చేరుకున్న భారత వ్యోమగామి

### ప్రధాని మోడీ తదితరుల శుభాకాంక్షలు



కాలిఫోర్నియా, భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసీయాత్ర ముసిగింది. ఆయన తిరగి క్షేమంగా భూమ్మీదకు చేరుకున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్ష పరిశోధన కేంద్రం ఐఎస్ఎస్‌కి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా తిరిగి భూమిపైకి చేరుకున్నారు. అంతరిక్షంలో ఆయన 18 రోజులు గడిపారు.

2లో

## భారత్‌లో టెస్లా

### ముంబైలో తొలి షోరూమ్ ప్రారంభం -ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం ఫడ్నవీస్



2లో

## జినోమ్ వ్యాలీతో తెలంగాణకు

# ప్రత్యేక గుర్తింపు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్

శామీర్‌పేట జినోమ్ వ్యాలీతో తెలంగాణ రాష్ట్రానికే ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .. ఈ వ్యాలీలో ఐకోర్ బయాలజిక్స్ కొత్త యూనిట్ కు నేడు ఆయన భూమిపూజ చేశారు..ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ హైదరాబాద్ బ్రాండ్‌ను ప్రపంచంలోనే ఒక ఫార్మా కంపెనీల బ్రాండ్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. జినోమ్ వ్యాలీ ఎవరూ ఊహించని విధంగా ఉత్పత్తులను ఎగుమతి చేస్తుందని, ప్రపంచంలో 30 శాతం ఫార్మా ఉత్పత్తులు జినోమ్ వ్యాలీ నుంచే

మిగతా 2లో



## నెంబర్ ప్లేట్ లేని వాహనదారులపై

## పోలీసుల కొరడా..

నస్పూర్,

నెంబర్ ప్లేట్ లేని వాహనదారులపై పోలీసులు కొరడా జులిపిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం నస్పూర్ పట్టణంలోని సీసీసీ కార్నర్ వద్ద

## అమిత్ షాతో భేటీ

### ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కలిసిన ఏపీ సీఎం చంద్రబాబు

### ఏపీకి మరింత ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి



ఢిల్లీ:జూలై 15 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి మరింత ఆర్థిక సహాయం అందించాలని చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. రాష్ట్రం ఇంకా తీవ్ర ఆర్థిక వనరుల కొరతను ఎదుర్కొంటున్నందున, ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిన పెట్టడానికి కేంద్రం సహాయం అవసరమని ఆయన అమిత్ షాకు వివరించారు. ఈ భేటీ సందర్భంగా, చంద్రబాబు వివిధ ప్రాజెక్టులు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం ఆవశ్యకతను వివరించారు. రాష్ట్ర విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొన్న ఆర్థిక నష్టాలను పరిగణనలోకి తీసుకోవాలని 16వ ఆర్థిక సంఘాన్ని కూడా ఆయన అభ్యర్థించారు. మిగతాది 2లో...



## సాగు.. సగమే!

### వానల్లేక రైతుల కష్టాలు

- తొలకరికి ముందే మురిపించిన వరుణుడు
- 16 ఏండ్ల రికార్డు బ్రేక్ చేస్తూ ముందే వానలు
- మే చివరి వారంలో దంచికొట్టిన వర్షం
- ఆ తర్వాత ఆడపాదడపా చినుకులే
- నారుమళ్లు కాపాడేందుకు రైతుల తంటాలు
- బిందెలతో నీరు తోడిపోస్తున్న మహిళలు
- గోదారి, కృష్ణా నదుల్లో పెద్ద ఎత్తున ప్రవాహం
- ఎత్తిపోతల ఊసే లేదు.. కాలువల్లో పారని నీళ్లు
- మందకోడిగా వరి నాట్లు.. పత్తి, మిర్చి, జొన్న రైతుల పరేషాన్

వివరాలు 2 లో..

## బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

### జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకు గుర్తింపు తెచ్చాయన్న ముఖ్యమంత్రి

### దేశంలోని వ్యాక్సిన్లలో 33 శాతం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నామని వెల్లడి

### ఇక్కడి వ్యాక్సిన్లను ప్రపంచ దేశాలకు సరఫరా చేశామన్న రేవంత్ రెడ్డి



హైదరాబాద్,

ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకే గుర్తింపును తీసుకొచ్చాయి. దేశంలోని వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 33 శాతం కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచాన్ని కోవిడ్ భయపెడుతున్న సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లు తయారు చేశాం. మిగతాది 2లో...

## యువత, పరిశ్రమలను అనుసంధానించేలా 'నైపుణ్యం పోర్టల్'

### 'నైపుణ్యం పోర్టల్' ను సెప్టెంబర్ 1న ప్రారంభించేందుకు చర్యలు చేపట్టండి: నారా లోకేశ్



అమరావతి,జూలై 15

యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న 'నైపుణ్యం పోర్టల్' ను ఆగష్టు నాటికి పూర్తిచేసి సెప్టెంబర్ 1న ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులతో మంత్రి సమీక్షించారు.

మిగతాది 2లో...

### జినోమ్ వ్యాలీతో తెలంగాణకు

# ప్రత్యేక గుర్తింపు

మొదటిపేజీ తరువాయి

తయారవుతున్నాయని తెలిపారు. 30,40 ఏళ్లుగా కృషి చేస్తున్న ఫార్మా పరిశ్రమలకు మరింత ప్రోత్సాహం, సకల వసతులు కల్పిస్తూ మరిన్ని పెట్టుబడులు వచ్చే విధంగా కృషి చేస్తున్నామని చెప్పారు. లారస్ ల్యాబ్స్, కర్క ల్యాబ్స్ సుమారు 300 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో వందల మందికి ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమల ఉత్పత్తి ప్రక్రియలను ప్రారంభించాయని గుర్తు చేశారు.ప్రపంచ ఫార్మా దృష్టిని ఆకర్షించేందుకు జినోమ్ వ్యాలీని ప్రపంచస్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నామన్న సీఎం ఫార్మా రంగంలో పెట్టుబడులకు స్వర్గధామంలా తయారు చేసి ఉపాధి అవకాశాలు, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. అందుకే, ఫార్మా కంపెనీల దిగ్గజాలతో మరిన్ని పెట్టుబడులు రాబట్టే ఆలోచనలు విస్తృతంగా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ముగిసిన శుభాంశు రోదసీయాత్ర

(మొదటి పేజి తరువాయి)

మానవాళికి ఉపయోగపడే ప్రయోగాలు చేశారు. అనంతరం డ్రాగన్ క్యాప్స్‌లో కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాలలో మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు సురక్షితంగా దిగారు. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం-4 కమాండర్ పెగ్గీ విట్సన్ తెలిపారు.అంతరిక్ష పరిశోధన కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించారు. కాగా, భూమిపైకి చేరుకున్న ఈ వ్యోమగాయుల బృందాన్ని ఏడు రోజుల పాటు క్వారెంటైన్‌లో ఉంచనున్నట్లు స్పేస్ ఎక్స్ అధికారులు తెలిపారు. శుభాంశు శుక్లా బృందం భూమికి సురక్షితంగా చేరుకోవడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఐఎస్ఎస్‌ను సందర్శించిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన శుభాంశు.. పట్టుదల, అంకితభావం, సాహస చర్యల ద్వారా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని ఎక్స్ వేదికగా కొనియాడారు. ఇది మన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌కు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పలు పరిశోధనలు చేపట్టిన యాక్సియం-4 మిషన్ బృందం.. స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ గ్రేస్ వ్యోమనౌకలో సోమవారం బయలుదేరింది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ-విస్నియెస్కీ, టిబర్ కపులు ఈ బృందంలో ఉన్న సంగతి తెలిసిందే.ఇకపోతే శుభాంశు శుక్లా తిరిగి భూమికి చేరుకోవడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ఆయన తిరిగి భూమికి వచ్చిన సందర్భంగా స్వస్థలం లక్నోలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయన తల్లిదండ్రులు భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు.

## సిపిఐ 23వ మహాసభలను జయప్రదం చేయండి.


### -సిపిఐ నగర కార్యదర్శి జానిమియా



**ఖమ్మం:** భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మంజిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ ఖమ్మం నగర కార్యదర్శి ఎస్కె జానిమియా కార్యకర్తలను కోరారు. ఈ నెల 19, 20 తేదీల్లో మహాసభలు జరగనున్నాయని ఆయన తెలిపారు. సిపిఐ ఖమ్మం నగర కార్యదర్శి -వర్గ సమావేశం మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏనుగు గాంధీ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఎస్ కె జానిమియా మాట్లాడుతూ మహాసభలలో నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడంతో పాటు ప్రజా సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. పలు తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదం పొందిన అనంతరం వాటి అమలు కోసం పోరాడతామని ఆయన తెలిపారు. పాలక వర్గాలు ప్రజా -సమస్యలను విస్మరిస్తున్నాయని వాగ్దానాలను అమలు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. పట్టణ పేదలను గుర్తించి సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. పట్టణీకరణ వేగంగా జరుగుతున్న నేపథ్యంలో వివిధ పనుల నిమిత్తం పట్టణంలో జీవిస్తున్న వారి పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. 600 మంది ప్రతినిధులకు ప్రాతినిధ్యం వహిస్తూ జరిగే ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, ఎంఎల్సి నెల్లికంటి సత్యం, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తో పాటు పలువురు నేతలు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు మహ్మద్ -సలాం, బిజి క్లెమెంట్, పోటు కళావతి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాస్, యానాలి సాంబశివరెడ్డి, వరదా నర్సింహారావు, నూనె శశిధర్, పీట్ల కృష్ణమూర్తి, నానబాల రామకృష్ణ, బోడా వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## మత్తులో బండి ఎక్కితే మృత్యువును ఆహ్వానించినట్లే...!

20 శాతం ప్రమాదాల్లో వారే..




ప్రమాదాల్లో మద్యం, గంజాయి మత్తులో వాహనాలు నడిపేవారే ఎక్కువగా ఉన్నట్లు పోలీసులు గుర్తిస్తున్నారు. ముందెళ్తున్న వాహనాలను ఢీ:కొట్టడం.. వేగాన్ని అదుపు చేయలేక డివైడర్ను తాకడం.. చెట్లను ఢీకొట్టడం, డ్రైనేజీ కాలువల్లో పడిపోవడంతో ప్రాణాలు మరణిస్తున్నారు.మత్తు వీడండి మీ కుటుంబాలకు భరోసా ఇవ్వండి నిండు నూరేళ్లు ఉండాల్సిన. ప్రాణాలు.పోగొట్టుకుంటున్నారు. మత్తుకు దూరంగా ఉండండి

## యువత, పరిశ్రమలను అనుసంధానించేలా 'నైపుణ్యం పోర్టల్'

(మొదటి పేజి తరువాయి)

డిస్ట్రిక్ట్ ఎంప్లాయింట్ ఆఫీసర్ ను డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ అండ్ స్కిల్ ఆఫీసర్ గా మార్చి.. వారి ఆధ్వర్యంలో జాబ్ మేళాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో 3 నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహిస్తున్న తీరును అధికారులు మంత్రికి వివరించారు. నైపుణ్య శిక్షణ ద్వారా విదేశాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలను ఓంక్యాప్ ద్వారా కల్పించాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు.

అదేవిధంగా ఉపాధి కోసం విదేశాలకు వెళ్తున్న వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారికి తగిన సహాయక మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. వారికి ఏమైనా ఇబ్బందులు తలెత్తితే హెల్ప్ లైన్ నెంబర్ 0863-2340678, లేదా వాట్సాప్ నెంబర్ 8500027678 ను సంప్రదించాలని సూచించారు. ఇటీవల థాయ్ లాండ్ లో ఉద్యోగాల పేరుతో ఏజెన్సీల చేతిలో మోసపోయిన వారిని ఓంక్యాప్, ఎన్ఆర్ టి ద్వారా స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

ఈ సమావేశంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈవో జి.గణేశ్ కుమార్, కాలేజి ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఇంటర్నేషనల్ స్కిల్లింగ్ అండ్ మొబిలిటీ అడ్వైజర్ సీత శర్మ, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.రఘు తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో అడుగుపెట్టిన టెస్లా

### ముంబైలో తొలి షోరూమ్ ప్రారంభం -ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం ఫడ్నవీస్

**ముంబై,జూలై 15**

టెస్లీ కార్లు ఇక భారత రోడ్లపై పరుగెట్టనున్నాయి. ఎంతోకాలంగా అభిమానులు ఎదురు చూస్తున్న ఘడియ వచ్చింది. అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించింది. ముంబయిలో తొలి షోరూంను మంగళవారం ప్రారంభించింది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని మార్కర్ మ్యాక్సిటీ మాల్‌లో దానిని తెరిచింది. ఈ షోరూం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ హాజరయ్యారు. భారత్‌లో తొలిగా ముంబైలో అడుగుపెట్టిన ఈ సంస్థకు ఘనంగా స్వాగతం చెప్పారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడణవీస్ మాట్లాడుతూ టెస్లా సరైన రాష్ట్రం, నగరాన్ని ఎంచుకుంది. ఈ కంపెనీ కార్ల డిజైన్, ఇన్నోవేషన్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఉంటుంది. 2015లో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు తొలిసారి టెస్లా కారులో తిరిగానని ఫడణవీస్ అన్నారు. టెస్లా దీర్ఘకాలిక ప్రణాళికల గురించి ఎన్నో ఊహాగానాలు వినిపిస్తున్నప్పటికీ.. ప్రస్తుతానికి స్థానికంగా దీని తయారీపై ఎలాంటి ప్రకటనా వెలువడలేదు.భారత్‌లో ఈ ఎలక్ట్రిక్ కార్ల తయారీకి సంబంధించిన భవిష్యత్ ప్రణాళికలపై ఆశాభావం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా 'మోడల్ వై' కారును సంస్థ ఆవిష్కరించింది. తొలుత 'మోడల్ వై' ఈవీలను -టెస్లా భారత్ మార్కెట్లో విక్రయించనుంది. ఇక్కడ





ఆర్‌డబ్ల్యూడీ వెర్షన్ (బేస్) 'మోడల్ వై' ఆన్‌రోడ్ ధర రూ.61.07 లక్షలుగా నిర్ణయించింది. లాంగ్‌రేంజ్ వెర్షన్ ధర రూ.69.15లక్షలుగా ఉంది. బేస్ మోడల్ ధర అమెరికాలో 44,990 డాలర్లు (రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్లు (రూ.31.57లక్షలు) జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09లక్షలు)గా ఉంది. దిగుమతి సుంకాలు, రవాణా ఖర్చుల కారణంగా భారత్‌లో దీని ధర ఎక్కువగా ఉంది. కొన్నిరోజుల క్రితం భారత రోడ్లపై 'మోడల్ వై' ను పరీక్షించిన సంగతి తెలిసిందే. ముంబయి-పుణే జాతీయరహదారిపై ఈ వాహనం దర్శనమివ్వడం చూపరులను ఆకర్షించింది. ఇది పూర్తిగా అప్‌డేట్ అయిన మోడల్ కారుగా నిపుణులు గుర్తించారు. దీని కోడ్‌నేమ్ జునిపెర్. అడ్వాన్స్‌డు వర్షన్‌ను అమెరికా, కెనడా మార్కెట్లలో వీటిని విక్రయిస్తున్నారు. దీని సీ షేప్‌లోని ఎల్ఈడీ లైట్లు-, ట్విన్ స్పోక్ అలాయ్ వీల్స్, -టెస్లా ప్రత్యేకతను తెలిపే గ్లాస్ రూఫ్ ఉన్నాయి. ఇది భారత్‌లో ఆరు రంగుల్లో లభించవచ్చని భావిస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా మోడల్ వై కారు ఆల్‌వీల్ డ్రైవ్‌గా లభిస్తోంది. వీటిల్లో లాంగ్ రేంజ్ బ్యాటరీ ప్రత్యేకత. ఒక్కసారి ఛార్జి చేస్తే 500-600 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. కేవలం 4.6 సెకన్లలో గంటకు 0-96 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంటుంది. అత్యధికంగా గంటకు 200 కి.మీ. వేగంతో ప్రయాణించగలదు. దీనిలో భారీ 15.4 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను అమర్చారు. వెనక సీట్లలోని ప్యాసింజర్ల కోసం 8 అంగుళాల ప్రత్యేకమైన స్క్రీన్ కూడా ఉంటు-ంది. అడాస్ ఫీచర్లు, వైర్‌లెస్ ఫోన్ ఛార్జింగ్ వంటి హంగులు ఇందులో కస్టమర్లకు లభించనున్నాయి.

## నెంబర్ ప్లేట్ లేని వాహనదారులపై పోలీసుల కొరడా..

మొదటిపేజీ తరువాయి

ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. భారీగా నంబర్ ప్లేట్లు లేని వాహనాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్ మాట్లాడుతూ%ొ% వాహనాలకి నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనం రోడ్డు ఎక్కడం నేరమని, ఇటువంటి వాటిని ఉపేక్షించేది లేదన్నారు.రోడ్డు భద్రత నియమాల ను అతిక్రమిస్తూ పోలీసుల నుంచి, రక్షణ వ్యవస్థ నుంచి తప్పించుకునేందుకే ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్లను తొలగిస్తున్నారన్నారు. కొంతమంది వాహనదారులు అతితెలివితో నెంబర్ ప్లేట్లను సగం విరిచేయడం, నెంబర్లు స్పష్టంగా కనిపించకుండా చేయడం అలాంటివి చేస్తున్నారని, ఇకపై ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. కేవలం పోలీసుల చలానాల నుండి తప్పించుకునేందుకు కొంతమంది ఇలా చేస్తుండగా, దొంగతనాలు, దోపిడీలకు, మరికొందరు పాల్పడుతున్నారన్నారు.బాధ్యత గల పౌరులుగా వాహనదారులందరూ విధిగా రోడ్డు నియమాలను పాటించాలని సూచించారు. మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక దృష్టి ఉంటుందన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని, ఇకపై వాహనదారులు నియమాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రూరల్ సీఐ ఆకుల అశోక్, సీసీసీ నస్పూర్ ఎస్ఐ యు. ఉపేందర్ రావు, ప్రత్యేక పోలీస్ బృందాలు పాల్గొన్నారు.

# బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి

ప్రపంచ దేశాలకు సరఫరా చేయగలిగామని సీఎం అన్నారు. శామీర్‌పేట జీనోమ్‌వ్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. మంగళవారం ఐకార్ బయోలజిక్స్ కొత్త యూనిట్ కు సిఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్స్ , బల్క్ డ్రగ్స్‌లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయని నొక్కిచెప్పారు. కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తలదని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు.ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం మరింత సరళమైన విధానాలతో ముందుకెళ్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ డేటా సిటీగా మారనుందని ఉద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 3లక్షల 28 వేల కోట్లు పెట్టుబడులు సాధించామని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ- పడాలని, అధునాతన విధానాలను తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే పదేళ్లలో తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని నొక్కిచెప్పారు. ఇందుకు జీనోమ్ వ్యాలీ పారిశ్రామికవేత్తల సహకారం ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. జీనోమ్‌వ్యాలీ ఆసియా ఖండంలోనే ప్రత్యేకమైందిగా గుర్తింపు పొందిదన్నారు. జీవ శాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టమ్ హైదరాబాద్‌లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

# సాగు.. సగమే!

**హైదరాబాద్ :**

తెలంగాణాలో ఈ సారి వానాకాలం సాగు ఒక అడుగు ముందుకు.. రెండగులు వెనక్కి అన్నట్టుగా ఉంది. ఏరువాక మందగించింది. నైరుతి రుతుపవనాల రాకతో సమృద్ధిగానే వర్షపాతం నమోదవుతుందని అంచనా ఉంది. జూన్ మొదటి, రెండు వారాల్లో నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయి. కానీ, ఈసారి రుతుపవనాలు అంచనా కంటే ముందే వచ్చేశాయి. ఉత్తర తెలంగాణలో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. దక్షిణ తెలంగాణాలోని నారాయణపేట, వనపర్తి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఎడతెరిపి లేని వాన పడింది. కానీ , ఇప్పుడు అసలు సీజన్‌లో వర్షపాతం తగ్గింది.

### ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు..

ఎగువన ఉన్న మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్లో భారీ వర్షాలతో గోదావరి, కృష్ణా నదులు ఉరుకులు పరుగులు పెడుతున్నాయి. ఈ నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. నీటిపారుదల ఆలస్యం కావడంతో వానాకాలం (ఖరీఫ్) సీజన్‌లో విత్తనాలు నాటే ప్రక్రియ మందగమనంతో సాగుతోంది. ఇప్పటికైతే రాష్ట్రంలో 42.5 శాతం మాత్రమే పంటలు సాగు చేశారు. ఇకమీదట వర్షాలు పడకపోతే మొక్క దశలోనే పత్తి, మిర్చి మక్కజొన్న మొక్కలు ఎండిపోతాయి. వరి సాగు కూడా ప్రమాదంలో పడుతుందని రైతులు అంటున్నారు.

### ముందే మురిపించిన వాన..

ఇప్పటి వరకు సాధారణ సాగు విస్తీర్ణంలో 42.48 శాతం మాత్రమే నాట్లు పడ్డాయి. తెలంగాణలో సాధారణ సాగు విస్తీర్ణం 132.44 లక్షల ఎకరాలు కాగా, కేవలం 56.26 లక్షల ఎకరాల్లో మాత్రమే పంటలు సాగయ్యాయి, గత ఏడాదితో పోలిస్తే ఇదే కాలంలో 56.19 లక్షల ఎకరాల కంటే ఇది స్వల్పంగా ఎక్కువ. అదీ ముందస్తుగా వానలు కురవటంతో ఈ విస్తీర్ణం నమోదైంది. గత సంవత్సరం 218.9 మి.మీ. వర్షపాతం నమోదు కాగా, ఈసారి 165.5 మి.మీ. వర్షపాతం నమోదైంది. సాధారణ సగటు వర్షపాతం 186.4 మి.మీ. కంటే -11 శాతం తగ్గింది. ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలతో వరద పరవళ్లు తొక్కుతున్నా.. వివిధ ప్రాజెక్టుల నుంచి నీటిని ఎత్తిపోసే అంశాన్ని ప్రభుత్వం ఇంకా పరిశీలించకడం లేదు. నీటి ఎత్తిపోతలలో ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే సాగు పరిస్థితి మరింత దిగజారిందనేది ప్రతిపక్ష నేతలు అంటున్నారు.

### కోటి ఎకరాల సాగు.. ఊరింతేనా?

పత్తి, మొక్కజొన్న, మిరప, సోయాబీన్, బఠానీ, జొన్న సాగును వర్షాకాలానికి పరిమితం చేయడంతో వర్షాధార పంటల విస్తీర్ణం తగ్గుముఖం పడుతోంది. జూన్ చివరిలో, జులై ప్రారంభంలో కురిసిన వర్షాలు పంట పరిస్థితులను స్వల్పంగా మెరుగుపరిచినప్పటికీ, రాబోయే పక్షం రోజుల్లో రాష్ట్రంలో మంచి వర్షాలు కురవకపోతే ఇప్పటికే విత్తిన పత్తి, మిరప, జొన్న వంటి పంటలు కోలుకోలేని నష్టాన్ని చవిచూడక తప్పదని వ్యవసాయ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

## ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసిన ఏపీ సీఎం చంద్రబాబు

(మొదటి పేజి తరువాయి)

పోలవరం-బనకచెర్ల లింక్ ప్రాజెక్ట్ గురించి కూడా చర్చ జరిగింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా పోలవరం నుండి 200 టీఎంసీల వరద నీటిని కర్నూలు జిల్లాలోని బనకచెర్ల రెగ్యులేటర్‌కు మళ్లించి కరువు పీడిత రాయలసీమ ప్రాంతానికి ప్రయోజనం చేకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చంద్రబాబు తెలిపారు. గోదావరి నది మిగులు జలాలను ఉపయోగించుకోవడానికి ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న హక్కును చంద్రబాబు నొక్కి



చెప్పారు.గోవా గవర్నర్‌గా సీనియర్ టీడీపీ నాయకుడు అశోక్ గజపతి రాజును నియమించినందుకు ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సరస్వత్‌తో రాయలసీమ ప్రాంతంలో ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ పరిశ్రమల స్థాపనపై చర్చించారు. అలాగే, విశాఖపట్నం మరియు విజయవాడలలో మెట్రో ప్రాజెక్టులపై చర్చించడానికి ఢిల్లీ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ కుమార్‌తో కూడా సమావేశమయ్యారు.

# ఈనెల 24న వైరాలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా మహాసభ..





## హాజరుకానున్న ముగ్గురు జిల్లా మంత్రులు, ఐజేయు ప్రతినిధులు...

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 15 /వైరా (అక్షరంన్యూస్)

ఈనెల 24న ఖమ్మం జిల్లా టియుడబ్ల్యూజే ఐజేయు యూనియన్ మహాసభ వైరాలో నిర్వహించనున్నారు. ఈ జిల్లా మహాసభలకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్, మరియు ఎంపీలు ఐజేయు జాతీయ రాష్ట్ర ప్రతినిధులు పాల్గొనున్నారు. మంగళవారం వైరాలో కృషి విజ్ఞాన కేంద్రం నందు జరిగిన టీయూడబ్ల్యూజే ఐజేయు వైరా యూనియన్ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో పాటు ముఖ్య అతిథులుగా టి యు డబ్ల్యూ జే ఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వరరావు, మరియు ఏనుగు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు జిల్లా మహాసభల నేపథ్యంలో నాలుగు కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కమిటీలు పర్యవేక్షణలో
జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .అతిపెద్ద జర్నలిస్టు సంఘం అంటే యూడబ్ల్యూజే ఐజేయు అని నిత్యం జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడే ఏకైక పెద్ద యూనియన్ అని అన్నారు .వైరాలో జరిగే జిల్లా మహాసభలకు పెద్ద ఎత్తున జర్నలిస్ట్ సోదరులు తరలిరావాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు
కొత్త వెంకటేశ్వరావు, ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జునరావు, గొల్లమందల విజయ్, మెరుగు కృష్ణ ,ఎక్కిరాల శ్రీనివాసరావు, ఆదూరి ప్రేమ్, గద్వాల రవీందర్, ఆది శ్రీకాంత్, నల్లమోతు శ్రీనివాసరావు, మోటపోతుల బాబురావు, సూతగాని శ్రీకాంత్, మోదుగు వినోద్ ,
సత్తెనపల్లి లక్ష్మాచారి ,సాధం సాయి , అక్కిశెట్టి రవితేజ,అతాహుల్లా, ధర్మపురి రవితేజ, ప్రశాంత్, ఇజ్జగాని మురళీకృష్ణా, నల్లబోలు వెంకటరెడ్డి ,పమ్మి రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ (ఎం ) తెలంగాణ రాష్ట్ర కమిటి సభ్యుడిగా వై. విక్రమ్...

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 15 (అక్షరంన్యూస్)

సిపిఐ (ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీకి ఆహ్వానితుడుగా కామ్రేడ్ యనమదల విక్రమ్ ను తీసుకోవటం జరిగింది అని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి కా. నున్నా నాగేశ్వర రావు
ఒక ప్రకటనలో తెలియ చేశారు. జూలై 12, 13 తేదీలలో హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశాలలో ఈ నిర్ణయం తీసుకున్నమన్నారు. ఖమ్మం నగరం నుండి రాష్ట్ర కమిటీకి ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఉన్న కా. యర్ర శ్రీకాంత్ మరణించటం వలన ఒక స్థానం ఖాళీ అయిందని... ఆ స్థానంలో ఇప్పటి వరకు రాష్ట్ర కమిటీకి ఆహ్వానితుడిగా ఉన్న పార్టీ సీనియర్ నాయకుడు కళ్యాణం వెంకటేశ్వరరావును తీసుకోవటం జరిగిందని... ఆయిన స్థానం లో
వై విక్రమ్ రాష్ట్ర కమిటీకి ఆహ్యానితుడి గా వై. విక్రమ్ ఎన్నికైనట్లు తెలిపారు. 1997 - 2001 వరకు ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘానికి ఖమ్మం టౌన్ ఉపాధ్యక్షుడు పనిచేశారు. అనంతరం 2002 నుంచి 2005 అక్టోబర్ వరకు డివైఎఫ్ఐ లో
ఖమ్మం టౌన్ అధ్యక్షుడు గా మరియు ప్రధాన కార్యదర్శి గా పనిచేశారు.
2005 నవంబర్ లో పార్టీ టూ టౌన్ కార్యదర్శి గా ఎన్నికయ్యారు..జిల్లా విద్యార్థి, యువజన సంఘాలలో పనిచేసి జిల్లా, రాష్ట్ర స్థాయిలో చురుకైన పాత్ర వహించాడు అని తెలిపారు. చరిత్రాత్మకమైన విద్యుత్ పోరాటంలో మిలిటెంట్ గా పోరాడిన చరిత్ర విక్రమ్ కు ఉందన్నారు. ప్రజా పోరాటాలు సందర్భంగా గత ప్రభుత్వాలు ఆయనపై అక్రమ అనేక కేసులు పెట్టాయన్నారు. పార్టీ ఖమ్మం 2 టౌన్ కార్యదర్శిగా డివిజన్, జిల్లా కమిటి సభ్యుడిగా దీర్ఘకాలంగా పనిచేస్తున్నారు అని తెలిపారు ప్రస్తుతం ఖమ్మం డివిజన్ కార్యదర్శి గా, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడిగా సోషల్



మీడియా జిల్లా కన్వీనర్ గా ట్రాన్స్పోర్ట్ కార్మిక రగానికి జిల్లా అధ్యక్షుడు గా పనిచేస్తున్నారు అని తెలిపారు. వై విక్రమ్ రాష్ట్ర కమిటీకి ఎన్నిక కావటం పట్ల పలువురు పార్టీ నాయకులు ,
ప్రజా సంఘాల నాయకులు ఆయనను కలిసి అభినందించారు.

# సిపిఐ (ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటి సభ్యులుగా కళ్యాణ వెంకటేశ్వరరావు,

## రాష్ట్ర కమిటీ ఆహ్వానితుడుగా వై. విక్రమ్ ఎన్నిక..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 15 (అక్షరంన్యూస్)

సిపిఐ (ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులుగా కళ్యాణ వెంకటేశ్వరరావును, రాష్ట్ర కమిటీ ఆహ్వానితుడుగా కామ్రేడ్ యనమదల విక్రమ్ ను తీసుకోవటం జరిగింది. అని సిపిఎం ఖమ్మం
జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు ఒక ప్రకటనలో తెలియ చేశారు. జూలై 12, 13 తేదీలలో హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశాలలో ఈ నిర్ణయం తీసుకున్నమన్నారు. ఖమ్మం నగరం నుండి రాష్ట్ర కమిటీకి ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఉన్న కా. యర్ర శ్రీకాంత్ మరణించటం వలన ఒక స్థానం ఖాళీ అయిందని... ఆ స్థానంలో ఇప్పటి వరకు రాష్ట్ర కమిటీకి ఆహ్వానితుడిగా ఉన్న పార్టీ సీనియర్ నాయకుడు కళ్యాణం వెంకటేశ్వరరావును తీసుకోవటం జరిగిందని... ఆయిన స్థానం లో వై విక్రమ్ రాష్ట్ర కమిటీకి ఆహ్యానితుడి గా
వై. విక్రమ్ ఎన్నికైనట్లు తెలిపారు. వీరు ఇరువురు నాయకులు దశాబ్దాలుగా అనేక ప్రజా ఉద్యమాలు కార్మిక ఉద్యమాల నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించారు. ఖమ్మం జిల్లా లో కార్మికులను
ఏకం చేసి పోరాటాలు నిర్వహించడంలో
కళ్యాణం వెంకటేశ్వరరావు ముందు నిలిచారు. నగరంలో అనేక ప్రజా సమస్యలను వెలికి తీసి వాటిని పరిష్కారం చేయడంలో వై విక్రం ముందున్నారు. ఇరువురిపై అనేక అక్రమ కేసులు పెట్టినప్పటికీ వెనకడు వేయకుండా ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ సిఐటియు సంఘాల్లో పార్టీలో వివిధ



హెూదాల్లో పనిచేశారు. సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కళ్యాణ%శీ% వెంకటేశ్వరరావు, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా వై విక్రమ్ ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వీరి ఎన్నిక పట్ల పలువురు పార్టీ కార్యకర్తలు వారిని కలిసి అభినందనలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేరిట మట్టి దందా

## - రెవెన్యూ అధికారుల మౌనమే ఊతమా?


రామగిరి, (పెద్దపల్లి జిల్లా) జులై 15 అక్షరం న్యూస్:

రామగిరి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పేరిట మట్టి దందా బహిరంగంగా సాగుతుండటం పలు అనుమానాలకు రేకెత్తిస్తుంది. రత్నాపూర్ గ్రామపంచాయతీని ఇందిరమ్మ ఇండ్ల పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన తరువాత, సెంటినరీ కాలనీ పరిసరాల్లో, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, నూతన ఇండ్ల నిర్మాణానికి అవసరమైన మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. ట్రాక్టర్ ట్రిప్కు రూ.500 నుండి రూ.750 వరకూ వసూలు చేస్తున్న ఈ దందా, రెవెన్యూ అధికారుల కళ్లముందే రోజంతా సాగుతుండటం పలు అనుమానాలకు దారితీస్తోంది. అధికార యంత్రాంగం ఉండటంతో అక్రమాలపై ఎవ్వరూ స్పందించకపోవడం గమనార్హం. ప్రభుత్వం ఈ దందాపై గట్టి చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై విచారణ జరిపించాలని పలువురు కోరుతున్నారు.



# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం..

## మల్సూర్ తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ కృష్ణ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 15 /తల్లాడ (అక్షరంన్యూస్)

ఇటీవల కాలంలో తల్లాడ మండలంలో రైతు సోదరులు వరి నార్లు పోసి పంట పొలాలు ఎండిపోతున్న నేపథ్యంలో ఈ విషయాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ కి తెలియపరచగా ఎమ్మెల్యే దంపతులు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి తెలియజేయగా వారు వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వంతో మరియు ఇరిగేషన్ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి తో మాట్లాడి సకాలంలో సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదారి జలాలను విడుదల చేయడం వలన రైతు సోదరులు ఎంతో హర్షం వ్యక్తం చేశారు.
ఇంతటి మహెూన్నతమైన కార్యక్రమాన్ని రైతు సోదరులు అందరికీ అందించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి కి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి తల్లాడ మండల మల్సూర్ తండా గ్రామ ప్రజల నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# నలుగురికి ఎల్ వోసీ పత్రాలు అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి..

## నిమ్స్ లో మోకాలి శస్త్ర చికిత్స కోసం కారేపల్లి మండల వాసులకు రూ. 6లక్షలు మంజూరు ..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 15 (అక్షరంన్యూస్)

పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో నలుగురికి మోకాలి శస్త్ర చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.6 లక్షలు మంజూరయ్యాయి. కారేపల్లి మండలం కొత్త కమలాపురం గ్రామానికి చెందిన కొల్లి నాగమ్మ, జాలా ధనమ్మ, మొండేపూడి కృష్ణారావు, మండేపూడి సత్యమ్మ లు మోకాలి
శస్త్ర చికిత్స అవసరమై..ఆర్థిక తోడ్పాటు కోసం ఇటీవల ఎంపీ ని కలిసి విన్నవించగా.. వెంటనే స్పందించి మంజూరు చేయించిన ఎల్ వోసీ పత్రాలను మంగళవారం హైదరాబాద్ లోని తన నివాసం వద్ద బాధితులకు అందజేశారు. నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్) లో మోకాలి ఆపరేషన్ కోసం ఒక్కొక్కరికీ రూ. 1.50 లక్షల చొప్పున కేటాయించారని, శస్త్ర చికిత్స విజయవంతమై త్వరగా కోలుకోవాలని పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారంతా ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

# మల్లవరం గ్రామంలో రైతు నేస్తం లో పాల్గొన్న రైతులు

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 15 /తల్లాడ (అక్షరంన్యూస్)






తల్లాడ మండలం మల్లవరం గ్రామంలో రైతు వేదిక నందు రైతు నేస్తం కార్యక్రమంలో వానాకాలం పంటలు, కలుపు నివారణ సదస్సు శాస్త్రవేత్తల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం యువజన నాయకులు కటిక కిరణ్ కుమార్ , తల్లాడ మండలం కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, కిసాన్ సెల్ కార్యదర్శి ధనకొండ నరసింహారావు (జగన్), కె.పి, పసుపులేటి అచ్చయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ధనకొండ ఉపేందర్, మల్లవరం గ్రామరైతులు తదితరులు పాల్గొన్నారు.

# మల్సూర్ తండా గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా సీతల పండుగను జరిగాయి..

## బంజారా సంప్రదాయంలో మొదటి పండుగ...జై బంజారా వజవో నంగరా..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /జులై 15 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం మల్సూర్ తండా గ్రామంలో గ్రామ పెద్దల సమక్షంలో మహిళలు నుత్యాలు ఆడుకుంటూ ఏడు భవానీలను పూజించుకుంటూ తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని పిల్లలు
పెద్దలు. భారీ స్థాయిలో చేరుకుని సాతిభవాన్నిలను. పూజించారు. ఈ సీతుల పండుగను లంబాడీల సాంప్రదాయ పద్ధతిలో
ప్రతి సంవత్సరం జరుపుకుంటారు.
ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్. మాట్లాడుతూ మన సంప్రదాయం ప్రపంచంలోనే గొప్పది అని రాష్ట్రంలో మనమే ముందుగా పండుగ జరుపుకుంటామని
రాష్ట్రము దేశము సస్యశ్యామలంగా ఉండాలని ఆ సాతిభవాన్ని పూజలు చేసిన తర్వాతే వర్షాలు బాగా కురుస్తాయని వారు అన్నారు పడి పంటలు బాగుండాలని, పంటలు పండటానికి ముఖ్య కారణం అయినా గోమాతలను, కాదేడ్లను, పూజించుకుంటూ రోడ్డు అటు నుంచి ఇటు దాటించుకుంటూ సాతి భవాని కొలుపుచేసుకునే గొప్ప రోజు అని అయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగయ్య నాయక్. మాజీ ఎంపీటీసీ మోహన్ నాయక్, మాజీ ఎంపిటిసి కృష్ణా నాయక్, మాన్సింగ్ నాయక్, వాలియా నాయక్, సక్రియా నాయక్, మీరు నాయక్. అమర్ సింగ్ నాయక్. సక్రి బాయి, వాలిభాయి, భీముని బాయి, దివిలి బాయి, తండా వాసులు అధిక సంఖ్యలో పాల్గొని
ఈ కార్యక్రమం జయప్రదం చేశారు.

# అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 15 అక్షరం న్యూస్ :
అనారోగ్య సమస్యలతో మనస్థాపం చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి బూర్ల కొమురయ్య గుండె సంబంధించిన వ్యాధితో బాధపడుతూ మంగళవారం రత్నపూర్ శివారు లోని తన వ్యవసాయ పొలం వద్ద షెడ్డు కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని రామగిరి ఎస్ఐ తాడవేనా శ్రీనివాస్ తెలిపారు. మృతుడి బూర్ల కొమురయ్య కొడుకు బూర్ల శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

# గిరిజనులకు అన్ని రకాల కార్డులు అందరికీ అందేలా చూడాలి

**ఆహారం విషయంలో మెనూ తప్పకుండా పాటించాలి**

**విద్యార్థులకు ముఖ్యంగా మంచినీరు నాణ్యమైన భోజనం సకాలంలో అందించాలి**

**స్థానికంగా ఉండి సమయపాలన పాటించి బాధ్యతగా విధులు నిర్వర్తించాలి**

**తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్**





**భద్రాచలం జులై 15 (అక్షరం న్యూస్)**

గిరిజన గ్రామాలలో నివసిస్తున్న అన్ని తెగల గిరిజన కుటుంబాల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధార్తీ ఆభాజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ శ్యాచురేషన్, పీఎం జన్మన్ సదస్సుల నిర్వహణ కొన్ని జిల్లాలలో సరిగా అమలు కాలేదని మరల 938 గ్రామాలలో నిర్వహించి అన్ని తెగల గిరిజనులకు వారికి కావలసిన కార్డులు అందజేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ కమిషనర్ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఐటీడీఏ పిఓలు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం జన్మన్, ధర్తీ ఆభాజాన్ జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ క్యాంపుల నిర్వహణ హ్యాబిటేషన్ల వారీగా గిరిజన కుటుంబాలకు అవగాహన కల్పించాలని, విస్తృతంగా పబ్లిసిటీ చేయాలని, గ్రామాలలో దండోరా వేయించి జనాలు సదస్సుకు అధికంగా వచ్చేలా చూడాలని అన్నారు. అన్ని గ్రామాల్లో తప్పకుండా క్యాంపులు నిర్వహించాలని అన్నారు. సంబంధిత ప్రాజెక్ట్ అధికారులు ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని, సదస్సులకు ఎంపిక చేసిన నోడల్ అధికారులు గిరిజనులకు చెందవలసిన అన్ని రకాల కార్డులు అందరికీ అందేలా చూడాలని, ప్రతి శాఖ యొక్క అధికారి సదస్సుకు హాజరు కావాలని అన్నారు. త్వరలో ఆది కర్మయోగి అనే పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతుందని దీంట్లో గ్రామాలలో స్నేహభావంగా, సేవా భావంగా పట్టుదల అకుంఠిత దీక్ష కలిగిన కళాశాల ప్రిన్సిపాల్, హెచ్ఎం, గ్రామాలలో ఉన్న వీటీడీఏలు గ్రామ పెద్దలకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి గ్రామాలలో వ్యక్తిగత అవసరాలు సామాజిక అవసరాలు ప్రజలకు మౌలిక వసతులు కల్పించే విధంగా పాటుపడే అధికారులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే గిరిజన సంక్షేమ శాఖ, గురుకులాలలో పనిచేసే హెచ్ఎం వార్డెన్ డిప్యూటీ వార్డెన్ ప్రిన్సిపాల్ అందరూ పనిచేసే ఇన్స్ ట్యూషన్లలో సక్రమంగా విధులు నిర్వహించాలని, కొన్ని జిల్లాలలో గిరిజన సంక్షేమ శాఖ గురుకులాలు ఆశ్రమ పాఠశాలలో నాసిరకమైన ఆహారం మరియు వసతులు సరిగా లేకపోవడంతో పిల్లలు అస్వస్థతకు గురవుతున్నట్లు ఫిర్యాదులు బాగా వస్తున్నాయని, పిల్లలకు సరఫరా చేసే ఆహారం విషయంలో మెనూ తప్పకుండా పాటించాలని, పిల్లల ఆరోగ్యం పరంగా తప్పనిసరిగా ప్రిన్సిపాల్ హెచ్ఎం వార్డెన్ లో బాధ్యత తీసుకోవాలని, బాధ్యతలు సక్రమంగా నిర్వహించని వారిని సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఇనిస్ట్యూషన్ లో సిక్ రూమ్ కంపల్సరిగా ఉండాలని ఏఎన్ఎం 24 గంటలు పిల్లల యొక్క ఆరోగ్య పరిరక్షణ గమనిస్తూ ఉండాలన్నారు. ఆశ్రమ పాఠశాల, గురుకులాలు, పోస్ట్ మెట్రిక్ హాస్టల్, ప్రీ మెట్రిక్ హాస్టల్ లలో చదివే విద్యార్థులకు ఆరోగ్యపరంగా ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి సికిల్ సెల్ ఎనీమియా, స్క్రీనింగ్ టెస్టు నిర్వహించాలని, ప్రతి ఇన్స్టిట్యూషన్ లో తరగతి గదులు, డార్మెటరీ, డైనింగ్ హాల్ శుభ్రంగా ఉండేలా చూడాలని, సంబంధిత హెచ్ఎం వైద్యశాఖ వారిని సంప్రదించి ప్రతి ఇన్స్ ట్యూషన్ లో బ్లీచింగ్ పౌడర్ ఫాగింగ్ చేయించాలని, విద్యార్థులకు ముఖ్యంగా మంచినీరు నాణ్యమైన భోజనం సకాలంలో అందించాలని, వంట చేసే సిబ్బంది వంటగదితో పాటు వారు కూడా శుచి శుభ్రత పాటించాలని, సక్రమంగా పనిచేయని వర్కర్లను తొలగించాలని అన్నారు. ప్రతి ఇన్స్ ట్యూషన్ లో బోర్డర్లకు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయడానికి కంప్లైంట్ బాక్సులు ఏర్పాట్లు చేయాలని వాటికి సంబంధించిన తాళాలు సంబంధిత డిటిడిఓ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారుల వద్ద ఉండాలని, 15 రోజులకు ఒకసారి కంప్లీట్ బాక్సులు తెరిచి బోర్డర్లకు ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి ఇన్స్ ట్యూషన్ లో సూపర్వైజర్ స్టడీ, హెచ్ఎంలు, వార్డెన్ లు, ప్రిన్సిపాల్ లు సబ్జెక్ట్ టీచర్లు అందరూ స్థానికంగా ఉండి సమయపాలన పాటించి బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పిఓ రాహుల్ మాట్లాడుతూ తమరి సూచనల ప్రకారం అన్ని గిరిజన గ్రామాలలో ధర్తీ ఆపాజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ సదస్సులు స్పెషల్ ఆఫీసర్లు అన్ని శాఖల అధికారులతో గిరిజనులకు అవగాహన కల్పించి వారికి కావలసిన కార్డులు అందజేశామని, ఇంకా ఎవరైనా గిరిజనులు వివిధ రకాల కార్డులు తీసుకోకపోతే ప్రత్యేక క్యాంపులు నిర్వహించి అందజేస్తామని, సికిల్ సెల్ ఎనీమియా ఆశ్రమ పాఠశాలలు, జిపిఎస్ పాఠశాలల్లో క్యాంపులు ఏర్పాటు చేసి 15, 445 మందికి స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహించామని, అందరికీ ఐడి కార్డులు జారీ చేయడం జరిగిందని, 47 మంది పిల్లలకు డిసీజ్ ఉన్నట్లు నిర్ధారణ అయిందని వారికి కూడా సరైన వైద్య చికిత్సలు అందించి వారికి కూడా ఐడి కార్డులు అందజేస్తామని, కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద 10, 290 మందికి భీమా కార్డులు అందజేశామని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆశ్రమ పాఠశాలలో పనిచేసే ఏఎన్ఎం లకు గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు 114 మెడికల్ కిట్లు అందించడానికి ప్రణాళికల రూపొందిస్తున్నామని, అన్ని పాఠశాలల్లో మెనూ సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని, సూపర్వైజర్ స్టడీ అమలు జరిగేలా చూస్తామని, జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న చిన్నారుల విద్యాభ్యాసం మెరుగుపరచడానికి రూపొందించిన ఉద్దీపకం వర్క్ బుక్ సత్ఫలితాలు ఇచ్చిందని, జిపిఎస్ పాఠశాలల్లో ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల చేరికలు పెరిగాయని, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ఉద్దీపకం వర్క్ బుక్-2 రూపొందించి గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి మెరుగుపరచడానికి అన్ని పాఠశాలలకు సరఫరా చేస్తున్నామని ఐటీడీఏ పీఓ రాహుల్ సెక్రెటరీ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ వివిధ జిల్లాల ఐటీడీఏ పీఓలు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణిలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెంటినరీ కాలనీ జోన్-1 లో ఘనంగా గోరింటాకు పండుగ..



**రామగిరి, (పెద్దపెల్లి జిల్లా) జులై 15 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం సెంటినరీ కాలనీ జోన్-1 లో గోరింటాకు పండగను మహిళలు ఘనంగా నిర్వహించారు. ఆషాఢ మాసం సందర్భంగా సెంటినరీ కాలనీ జోన్-1లో గోరింటాకు పండగను మంగళవారం మహిళలు ఉత్సాహంగా నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో ఈ వేడుకలు జరిపి ఒకరికొకరు గోరింటాకు పెట్టుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఆషాఢ మాసంలో గోరింటాకు వేడుకలు స్నేహాన్ని, బంధాలను బలపరుస్తాయని మహిళలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# భూమిలో భాస్వరం కరిగించే బ్యాక్టీరియా పై క్షేత్ర ప్రదర్శన...

**వైరా మండల వ్యవసాయాధికారి మయాన్ మంజూఖాన్**





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ జూలై 15 వైరా (అక్షరంన్యూస్)

వైరా. బాస్వరాన్ని కరిగించే బ్యాక్టీరియాగురించి సోమవరం గ్రామం లోవరి రైతులకు అవగాహన కల్పిస్తూ క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. వైరా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రైతుల పొలంలో పి ఎస్ బి ని ఇసుకలో కలిపి చెల్లించారు. మండల వ్యవసాయాధికారి మయాన్మంజూఖాన్ రైతులతో మాట్లాడుతూ భూమిలో నిల్వ ఉండి లభ్యం కాని స్థితిలో ఉన్న బాస్వరంను కరిగించి మొక్కకు అందించే విధంగా ఈ బ్యాక్టీరియా పనిచేస్తుందని వివరించారు. రసాయనిక డిఏపి వాడకాన్ని తగ్గించి భూమిలో నిల్వ ఉన్న బ్యాక్టీరియాను ఉపయోగించు కోవాలని కోరారు. బ్యాక్టీరియాను పశువుల ఎరువు,వర్మీ కంపోస్ట్,ఇసుక తో కలిపి చల్లుకోవచ్చని వివరించారు. నీటితో కలిపి పిచికారి కూడా చేసుకోవచ్చని తెలిపారు. పంట వేసిన 5 వ రోజు నుండి పి ఎస్ బి ని ఉపయోగించ వచ్చని తద్వారా వచ్చే ప్రయోజనాలను ఏఓ వివరించారు.

కార్యక్రమం లో రైతులు కొల్లి శ్రీనివాసరావు, గొల్లపూడి వెంకటేశ్వరరావు, గొల్లపూడి హరినాథ బాబు, కొల్లి నరసింహారావు, హనుమంతరావు, మేడిశెట్టి కృష్ణ, ఏఈఓ లు రాజేష్, వాసంతి, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి




**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**రోడ్లపై ప్రయాణిస్తే స్పష్టంగా వన మహోత్సవం ప్రభావం కనిపించేలా చర్యలు**

**అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్‌పై అధిక శ్రద్ధ వహించాలి**

**బ్లాక్ ప్లాంటేషన్ లో చిన్నపాటి దట్టమైన అడవులను సృష్టించాలి**

**ఆగస్టు మొదటి వారం నాటికి అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ పూర్తి చేయాలి**

**సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ పారిశుద్ధ్య నిర్వహణ**

**కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల పని తీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం జులై 15 (అక్షరం న్యూస్)**

జిల్లాలోని గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల పనితీరుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి మంగళవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. వన మహోత్సవం, పారిశుద్ధ్య నిర్వహణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ, త్రాగు నీటి సరఫరా, ఉపాధి హామీ పనులు, ఇందిరా మహిళా డెయిరీ, తదితర అంశాలపై కలెక్టర్ అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో స్థానిక సంస్థలు, మునిసిపాలిటీ ల ఆధ్వర్యంలో పరిపాలన సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద అవెన్యూ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్ లపై అధిక శ్రద్ధ పెట్టాలన్నారు. జిల్లాలోని ప్రధాన రోడ్ల వెంబడి మొక్కలు నాటే ఆస్కారం చాలా ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సంవత్సరం అవెన్యూ ప్లాంటేషన్ పంచాయతీ రోడ్డు, ఆర్ అండ్ బీ రోడ్డు, పట్టణాలలో మేయిన్ రోడ్ల వెంబడి పెద్ద ఎత్తున జరగాలని అన్నారు. జిల్లాలో రోడ్డు వైపు పిచ్చి మొక్కలు అధికంగా పెరిగాయని, వీటిని వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్డు వెంబడి ఎత్తైన మొక్కలు నాటాలని అన్నారు. ఆగస్టు నెలలో జిల్లా రోడ్లలో ప్రయాణిస్తుంటే వన మహోత్సవం ప్రభావం స్పష్టంగా తెలిసేలా మార్పు తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో బ్లాక్ ప్లాంటేషన్ స్థలాలను ఫైనల్ చేయాలని, మియావాకీ పద్ధతిలో మొక్కలు నాటాలని, ప్రతి మండలంలో అటవీ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు మంచి మొక్కలు నాటాలని చిన్న అడవి లాంటి ప్రాంతాన్ని సృష్టించాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ లో ముఖ్య అతిథులు పాల్గొనేలా చూడాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ కు రెగ్యులర్ వాటర్ సప్లై ఉండేలా చూడాలని అన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాలలో కూడా 2 ఎకరాలలో అర్బన్ పార్క్ ఏర్పాటుకు స్థలాలను గుర్తించి, అక్కడ ఎటువంటి మొక్కలు నాటాలో ప్రణాళిక సిద్ధం చేసి నివేదిక అందించాలని కలెక్టర్ మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. జిల్లాలో ఆగస్టు మొదటి వారం నాటికి బ్లాక్ ప్లాంటేషన్, రోడ్ల వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ పూర్తి చేయాలని అన్నారు. ప్రతి మండలం పనితీరు పరిశీలించి బాగా పనిచేసిన మండలాలకు గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండటం చాలా కీలకమని అన్నారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా నీరు నిల్వ ఉంటే అక్కడ తప్పనిసరిగా ఆయిల్ బాల్స్ వేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలు, భవిత సెంటర్ పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల స్థానిక సంస్థల అధికారులు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. డెంగ్యూ కేసు నమోదైన పరిసర ప్రాంతాల్లో ఫీవర్ సర్వే చేయాలని, ఆ ప్రాంతంలో మరింత సమర్థవంతంగా పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీకి ప్రభుత్వం అందించే బడ్జెట్, ఆర్థిక సంఘం నిధుల నుంచి అవసరమైన పరికరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుద్ధ్యం, పబ్లిక్ స్పేస్, పచ్చదనం, టౌన్ ప్లానింగ్, స్పోర్ట్స్ పై పట్టణాలలో అధికంగా దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ చివరి నాటికి ఆస్తి పన్ను వసూలు లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఉన్న నీటి కాల్వలో పిచ్చి మొక్కల తొలగింపు, పూడికతీత పనులు ఉపాధి హామి క్రింద యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాట్లలో భాగంగా మధిర నియోజకవర్గం పరిధిలో 5 మండలాల్లో ఉపాధి హామీ పనుల క్రింద క్యాటిల్ షెడ్ ల నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మండలానికి లబ్ధిదారులను పశువుల పంపిణీ కోసం ఎంపిక చేయాలని, మొదటి విడతలో ప్రస్తుతం పశువులు ఉన్న వారిని మాత్రమే ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డైయిరీ అంశంలో ఎక్కడైనా ఎటువంటి పొరపాట్లు చేయాలని చూసినా కఠినంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి మండలంలో జూలై చివరి నాటికి గ్రౌండింగ్ పూర్తి చేయాలని అన్నారు. సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ అవెన్యూ ప్లాంటేషన్ క్రింద ఎత్తైన మొక్కలు మాత్రమే నాటాలని, ప్రతి మండలంలో అవెన్యూ ప్లాంటేషన్ క్రింద ఎన్ని మొక్కలు నాటుతున్నారు, ఎన్ని అందుబాటులో ఉన్నాయి, ఇంకా ఎన్ని ఎత్తైన మొక్కలు కావాలో ఎంపీడీవోలు రెండు రోజులలో రిపోర్ట్ అందించాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆస్పత్రులలో నమోదయ్యే డెంగ్యూ, మలేరియా కేసుల సమాచారం కూడా స్థానిక సంస్థలకు ప్రతిరోజు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ భవనాల పెండింగ్ ఆస్తి పన్ను వసూలు నోటీసులు జారీ చేయాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం ముగిసిన తర్వాత కన్వర్జెన్స్ సమావేశం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎక్కడా త్రాగునీటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం నేపథ్యంలో నీటి నాణ్యత పరీక్షలను రెట్టింపు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డిఎంహెచ్ఓ డా. కళావతి బాయి, మున్సిపల్ కమీషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి జీవితాలను కాపాడండి

**భద్రాచలం జులై 15 (అక్షరం న్యూస్)**

యువత రక్తదానం ను ఆదర్శంగా తీసుకొని రక్తదానం చేసి జీవితాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు నేతృత్వంలో జిల్లా రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఇండియన్ యూత్ సెక్యూర్డ్ ఆర్గనైజేషన్ సౌజన్యంతో కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణంలో రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత రక్త పరీక్ష శిబిరాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉచిత రక్త పరీక్ష శిబిరంలో పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రజలు తమ యొక్క బ్లడ్ గ్రూప్ తెలుసుకోవడం సులభతరం అవుతుందన్నారు. దీని ద్వారా అత్యవసర సందర్భాల్లో రక్తదానం చేసేందుకు సులభంగా ఉంటుందని, అత్యవసర సమయంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని కావున ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున ఈ ఉచిత రక్త పరీక్ష శిబిరం ని ఉపయోగించుకొని తమ యొక్క బ్లడ్ గ్రూపు వివరాలను తెలుసుకోవాలని కోరారు. ముఖ్యంగా యువత రక్తదానం కార్యక్రమం ఆదర్శంగా తీసుకొని ఆపద కాలంలో రక్తదానం చేసి జీవితాలను నిలబెట్టాలని కలెక్టర్ కోరారు. ఈ రక్త పరీక్ష తేదీ కేంద్రంలో తాను కూడా రక్తపరీక్ష చేయించుకున్నానని అత్యవసర సమయంలో రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉన్నానని కలెక్టర్ తెలిపారు. ఈ ఉచిత రక్త పరీక్ష శిబిరం ద్వారా తమ బ్లడ్ గ్రూపు ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ఇలా తెలుసుకోవడం ద్వారా ఎదుటి వ్యక్తికి సహాయం చేయడమే కాకుండా తన యొక్క బ్లడ్ గ్రూప్ పై అవగాహన ఉండటం స్వీయ సంరక్షణకు కూడా ఉపయోగపడు తుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు తమ యొక్క బ్లడ్ గ్రూప్ సంబంధిత వివరాలను తప్పనిసరిగా తెలుసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ వెంకటరమణ, మనోహర్, వెంకట పుల్లయ్య, డీఎస్పీ రెహమాన్, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, ఆటో డ్రైవర్లు, కార్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## మ(రిగూడెం లో ఎరువుల ఉపకేం(దం సోసైటీ ద్వారా ఏర్పాటు

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూలై 15(అక్షరం న్యూస్**



) గంగారం మండలం లోని దూర ప్రాంతాలయిన దుబ్బగూడెం మామిడిగూడెం రామారం పోనుగోండ్ల కామారం గ్రామాల ప్రజలకు యూరియా అందుబాటులో ఉండేందుకు మ(రిగూడెంలో సొసైటీ ద్వారా ఉపకేం(దం ఏర్పాటు చేస్తున్నట్లు గంగారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు తెలిపారు యూరియా కోసం రైతుల ఇబ్బందులను గమనించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా సీతక్క అదేశాలతో మ(రిగూడెం లో సొసైటీ ద్వారా ఉపకేం(దాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఇందుకోసం ఏర్పాటు చేసిన భవానాన్నిపరిశీలించమని నేటి నుంచి యూరియా అమ్మకానికి అందుబాటులో ఉంటాయన్నారు మండలం లో ప్రతి రైతుకు యూరియా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి సుర్ణపాక సరోజన జగ్గారావు మండల వ్యవసాయ శాఖ అధికారి వేణు యాదవ్ (పజలు తదితరులు పాల్గొన్నారు

## దళిత గ్రామాలను పట్టించుకోని మంత్రి సీతక్క

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూలై 15(అక్షరం న్యూస్)**



దళిత జాతికి చెందిన వారిఓటుబ్యాంకును ఉపయోగించుకుంటూఎమ్మెల్యే గా గెలిచిన ధనసరి సీతక్క దళిత గ్రామాలను పైలేట్ గ్రామాలుగా తీసుకోకుండా దళిత గ్రామాలను పట్టించుకోవడంలేదని నేత కాని మహర్ కుల సంఘ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దుర్గం మురళి నేత ఆరోపించారు మంగళవారం ఆయన మాట్లాడుతూ దళిత ఎస్సీ రిజర్వేషన్ కు చెందిన ములుగు నియోజకవర్గంలో ధనసరి సీతక్క ఏడు మండలాల్లో ఏ ఒక్క ఎస్సీ గ్రామాన్ని కూడా పైలేట్ గ్రామంగా ఎంపిక చేయలేదని అన్నారు గంగారం మండలం లోని కోమట్లగూడెం మామిడి గూడెం గ్రామాలు పూర్తిగా ఎస్సీ కుటుంబాలే ఉన్నాయని కోమట్లగూడెంలో చాలా మందికి ఇల్లు లేవని గతంలో వర్షాలకు కూలిపోవడం జరిగిందని వారందరికీ డబుల్ బేడూరూములు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు అలాగే కాటినగర్ నుండి జంగాల పల్లి వెళ్ళంటే బ్రిడ్జి నిర్మించాలని ఆయన అన్నారు ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## జూలై 16న పెద్దపల్లి జిల్లాలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం

### – ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై –15 అక్షరం న్యూస్**

జూలై 16న పెద్దపల్లి జిల్లాలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ముర్మురు హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి ఇంటెక్ వాల్, పంప్ హౌస్ లో గల మిషన్ భగీరథకు సంబంధించిన 1072 హెచ్.పి పంపుల నిర్వహణ, బటర్ ఫ్లై వాల్వ్ యొక్క మరమ్మత్తు నిమిత్తం జూలై 16 ఉదయం 8 గంటల నుంచి జూలై 17 ఉదయం 8 గంటల వరకు పెద్దపల్లి ,మంథని, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని గ్రామీణ ఆవాస ప్రాంతాలకు , రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలకు నేటి సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని,అందరూ సహకరించాలని మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రామగుండం నగరంలో నీటి సరఫరాకు తాత్కాలిక అంతరాయం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

: మిషన్ భగీరథ ముర్మూర్ పంప్ హౌజ్‌లో మోటార్ల మరమ్మత్తు పనులు చేపట్టిన నేపథ్యంలో రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో నల్లాల ద్వారా నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేయనున్నట్టు అధికారులు తెలిపారు.జూలై 16 బుధవారం ఉదయం 8 గంటల నుంచి జూలై 17 గురువారం మధ్యాహ్నం 12 గంటల వరకు నీటి సరఫరాకు అంతరాయం కలుగనున్నది. అనంతరం నీటి సరఫరా యధావిధిగా కొనసాగుతుంది.ఈ మేరకు ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించి సహకరించాలని అడిషనల్ కలెక్టర్ (ఎల్‌బీ) మరియు రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏసీ) జె. అరుణశ్రీ విజ్ఞప్తి చేశారు.

## పెద్దపల్లి జిల్లా టాటా మ్యాజిక్ అసోసియేషన్‌కు నూతన కమిటీ ఏర్పాటు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా టాటా మ్యాజిక్ అసోసియేషన్ కమిటీకి నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. రామగుండం టాటా మ్యాజిక్ బస్టాండ్ అడ్డాలో నెంబర్ వన్ రామగుండం టాటా మ్యాజిక్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న మారేపల్లి విద్యాసాగర్‌ను జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లాలోని 12 అసోసియేషన్ల గౌరవ అధ్యక్షులు, వైస్ ప్రెసిడెంట్లు పాల్గొన్నారు. వారందరి సమక్షంలో కొత్త బాడీని అధ్యక్షుడు మారేపల్లి విద్యాసాగర్ నేతృత్వంలో ఏర్పాటు చేశారు.ఉపాధ్యక్షుడు: పోగుల శంకర్ (పెద్దపల్లి అసోసియేషన్)జనరల్ సెక్రటరీ: రౌతు రమేష్ (మంథని అసోసియేషన్)వర్కింగ్ ప్రెసిడెంట్: వెంగలి రాజా గౌడ్ (కమాన్పూర్ అసోసియేషన్)ప్రచార కార్యదర్శి: నాయన దేవ శ్రీను (గుంజ పడగ)జాయింట్ సెక్రటరీ: ఎండి రఫీక్ (సుల్తానాబాద్ అసోసియేషన్)ఆర్గనైజింగ్ సెక్రటరీ: కాసూరి రమేష్ (ముత్తారం అసోసియేషన్)అలాగే, గౌరవ ముఖ్యసలహాదారులుగా తాటిపాము లక్ష్మీనారాయణ, యా శెట్టి నాగరాజు, అమర్ సిద్దిక్ బాబా, చౌరస్తా ప్రెసిడెంట్ సతీష్, ధర్మారం ప్రెసిడెంట్ గాదరణ శంకర్, బసంత్‌నగర్ వైస్ ప్రెసిడెంట్‌లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమం ఆనందంగా సాగింది. నాయకత్వ బాధ్యతలు స్వీకరించిన నూతన బృందం జిల్లా వ్యాప్తంగా డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని హామీ ఇచ్చారు.

# బీజేపీ నూతన అధ్యక్షుడిపై డిప్యూటీ సీఎం వ్యాఖ్యలు సిగ్గుచేటు

### కాంగ్రెస్ వైఫల్యాలు బయటపడుతున్నందుకే ప్రజలను తప్పుదారి పట్టించాలని భట్టి విక్రమార్క పథకం

### బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశిపేట శివాజీ

**పెద్దపల్లి టౌన్ జూలై 15 అక్షరం న్యూస్**



అబద్దాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో ముందుకు దూసుకెళు న్నామని చెప్పుకుం టున్నా నాయకులు వారి వైఫల్యాలను ప్రజలందరూ గమనిస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికలలో ఓడిపోతామని తెలిసి బిజెపి నూతన అధ్యక్షుడిపై తప్పుడు ప్రచారాలు చేయడం సిగ్గుచేటని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పై మండిపడ్డారు బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశిపేట శివాజీ, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క డిల్లిలో విలేకరులతొ మాట్లాడుతూ బీజేపీ పార్టీ కి నూతన అధ్యక్షుడిగా రాంచందర్ రావును ఎంపీక చేయటం దుర్మార్గం అనడం సిగ్గుచేటని అన్నారు ఆ వ్యాఖ్యలు నిరసనగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచన మేరకు, పెద్దపల్లి పార్లమెంట్ ఎస్సీ సెల్ కో కన్వీనర్ ఈర్ల శంకర్ ఆధ్వర్యంలో పెద్దపల్లి అసెంబ్లీ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశిపేట శివాజీ జిల్లా నాయకులు ఈర్ల శంకర్ మాట్లాడుతూ రోహిత్ వేముల కేసులో ఎక్కడ రాంచందర్ రావు పేరు లేదని అసలు రోహిత్ వేముల దళితుడే కాదు వడ్డెర కులస్తుడు అని కోర్టులు తేల్చాయి అన్నారు 2016 లో జరిగిన రోహిత్ వేముల ఆత్మహత్య సంఘటన గురించి ఇప్పుడు బయటకు తీయడం దురెద్దేశ్య పూర్వకమే బిజేపీ పార్టీ గురించి ప్రజల్లో తప్పుడు ఆలోచన వచ్చేలా చేసేందుకే భట్టి విక్రమార్క పథకం అన్నారు కాంగ్రెసు పార్టీ వైఫల్యాలను ప్రజల దృష్టి మరల్చేందుకు మాత్రమే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని రోహిత్ వేముల కేసును కోర్టులు నిజాలు తెల్చాయని రాంచందర్ రావు పై లేనిపోని ఆరోపణ చేసిన భట్టి విక్రమార్క వెంటనే క్షమాపణ చెప్పాలి లేదంటే భారతీయ జనతా పార్టీ కేసు వేసేందుకు సిద్ధం అవుతోంది అన్నారు డిప్యూటీ సీఎం కి దళితుల పట్ల చిత్తశు ద్ధి ఉంటే వెంటనే డిక్లరేషన్ పూర్తి చేయాలని దళితులకు సంబంధించిన అన్ని పథకాలను అమలు చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షుడు సంపత్ ఓదెల మండల అధ్యక్షుడు కారంగుల శ్రీనివాస్ సీనియర్ నాయకులు తంగేడ రాజేశ్వరరావు పోల్సాని సంపత్ రావు మేకల శ్రీనివాస్, కావేటి రాజగోపాల్, ఎర్రోళ్ల శ్రీకాంత్ ఉప్పు కిరణ్ గుడ్ల సతీష్ సోడా బాబు మధుకర శివ సాయి ,గాదాసి సతీష్ ,పోగుల రాజు, భూతగడ్డ రాజు మోసంపల్లి శ్రీధర్ రేండ్ల వేణు బొడ్డుపల్లి కుమార్ లతోపాటు దళిత మోర్చా నాయకులు భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ కార్యాలయం ఎదుట చెట్లు నాటిన ఎమ్మెల్యే...

### ప్రతి ఇంట్లో మొక్కలు పెంచాలి





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకున్న అన్ని పనులు వెంటనే గ్రౌండింగ్ చేయాలని రామగుండం శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళ వారం ప్రదాన రహదారి డివైడర్ లో మొక్కలు నాటిన అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) %ఁ% కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె . అరుణ శ్రీ తో సమావేశం అయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో స్థానిక సంస్థ ఎన్నికలు రానున్న దృష్ట్యా కోడ్ కంటే ముందే శంఖుస్థాపన చేసుకున్న అన్ని పనులు పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని పని చేయాలని అన్నారు . ఏక కాలంలో వివిధ చోట్ల జరుగుతున్న అభివృద్ధి పనులు పర్యవేక్షించేందుకు ఇంజనీరింగ్ అధికారులు వేర్వేరు బృందాలుగా వెళ్లాలని అన్నారు. డివిజన్ లోని చిన్న చిన్న వీధులలో రోడ్ల నిర్మాణంపై దృష్టి సారించాలని అన్నారు.కొత్తగా రామగుండం నగర పాలక సంస్థలో విలీనమైన లింగాపూర్ వైపు పరిశ్రమల ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్న%శీ%దున అన్ని రకాల మౌళిక వసతుల కల్పించడానికి సన్నాహాలు చేయాలని అన్నారు. రాజీవ్ రహదారితో పాటు నగరంలో అన్ని వీధి దీపాలు వెలిగేందుకు నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు .ఆర్ %ఁ%బి తో పాటు ఇతర విభాగాలు చేపడుతున్న పనులను కూడా త్వరితగతిన నాణ్యతతో పూర్తయ్యేలా నగర పాలక సంస్థ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. వన మహోత్సవం లో నాటిన అన్ని మొక్కలు సజావుగా పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామన్ తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు మద్దతుగా నిలిచినందుకు అక్రమ కేసులు..

**హుస్నాబాద్/సిద్దిపేట జులై 15(అక్షరం న్యూస్)**



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కోర్టులో గత ప్రభుత్వ హయాంలో కేసుల విషయంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి హాజరయ్యారు. గౌరవెల్లి ప్రాజెక్టు పై గత ప్రభుత్వ హయాంలో పోరాడితే అక్కన్నపేట, హుస్నాబాద్ పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టారని కేడం లింగమూర్తి తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఆక్కు శ్రీనివాస్ తో పాటు ఇంకా 12 మందిపై కేసులు పెట్టారన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు భూనిర్వాసితులపై గత ప్రభుత్వం అక్రమంగా దాడులకు పాల్పడిందని, వారికి మద్దతుగా నిలిచినందుకు తమపై కేసులు పెట్టిందన్నారు. ప్రస్తుతం మంత్రి పొన్నం ప్రభాకర్ భూ నిర్వాసితులకు సమస్యలను శాంతియుతంగా పరిష్కరించేలా కృషి చేస్తున్నామన్నారు.

## తపస్ సభ్యత్వం –జాతీయ వాదానికి బలోపేతం



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 15/(అక్షరం న్యూస్):–**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్ టి పి యు ఎస్ ) కేసముద్రం మండలం లోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయలు తపస్ లో సభ్యత్వం తీసుకోవడం జరిగింది.సభ్యత్వ నమోదు అభియాన్ కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో తపస్ మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిబోయున గోపికృష్ణ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఏ బి ఆర్ ఎస్ఎం (అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షణిక్ మహా సంఘ్ )కు అనుబంధంగా మనరాష్ట్రంలో టి పి యు ఎస్ పేరుతో గల ఉపాధ్యాయ సంఘం అనీ ఈ సంఘ సభ్యులు విద్యార్థుల్లో జాతీయ భావం దేశభక్తి పెంపొందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఏకైక ఉపాధ్యాయ సంఘం తపస్ అని అందులో సభ్యత్వం తీసుకోవడమంటే జాతీయ వాదాన్ని బలపరచడమే నని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాగి సోమనర్సయాచారి,వోమ సంతోష్,కేసముద్రం,ఇనుగుర్తి మండలఅధ్యక్షులు మండల్ రాజు, సామల రమేష్ లు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలి

### స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి.

### హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్.




**హుస్నాబాద్/సిద్దిపేట జులై 15(అక్షరం న్యూస్)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హుస్నాబాద్ లోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో అక్కన్నపేట్ మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలన్నారు.గత కేసీఆర్ ప్రభుత్వం హాయంలో చేసిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ విఫలమైందని, గ్రామాల్లో చర్చ పెట్టి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. వార్డు మెంబర్ నుండి ఎంపీపీ, జెడ్పీటీసీ వరకు బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్త కష్టపడి పని చేయాలని, పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోభారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# సిపి అంబర్ కిశోర్ ఝా, ఎదుట మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు, డీసీఎంల లొంగుబాటు

**పెద్దపల్లి ప్రతినిధి జులై 15 అక్షరం న్యూస్**

నాలుగు దశాబ్దాల పాటు సిపిఐ మావోయిస్టు లో పనిచేసి సీనియర్ మావోయిస్టు నాయకులు రాష్ట్ర కమిటీ సభ్యులు ఆత్రం లచ్చన్న, జిల్లా కమిటీ సభ్యురాలు చౌదరి ఆంకుభాయి, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట లొంగిపోయారు. అజ్ఞాతం లో ఉన్న అదిలాబాద్ ,కరీంనగర్ జిల్లా మావోయిస్టులు కూడా వారి గ్రామాలకు తిరిగి రావాలని కోరుతున్నాం. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు తెలంగాణ ప్రభుత్వం అందించే పునరావాస పథకం కింద లభించే ఫలితాలను అందచేస్తాం. పెద్దపల్లి// ఈ రోజు అనగా, 15. 07. 2025 తేదీన నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన ఇరు వురు సీనియర్ అజ్ఞాత నాయకులు రామగుండం కమిషనరేటు పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్నటువంటి వివిధ రకాల సహాయ సహకారాలు మరియు లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని, తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని, కమీషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం ఎదుట కమిషనరేటు కార్యాలయంలో లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టు సభ్యుల వివరములు:

1. ఆత్రం లచ్చన్న ఏ గోపన్న ఏ రాజప్ప భీమయ్య, వయస్సు : 65 సం.లు, కులం : (మన్నె), పారపెల్లి గ్రామం,కోటపల్లి మండలం, మంచిర్యాల జిల్లా, తెలంగాణ రాష్ట్రం. రాష్ట్ర కమిటీ సభ్యుడు / ఇంచార్జీ డివిజన్ టెక్నికల్ టీం, నార్త్ బస్తర్ ఛత్తీస్గఢ్. ఇతను 1983 సంవత్సరంలో దళ సభ్యుని చేరి చెన్నూర్ దళంలో పనిచేశాడు. 1988 సంవత్సరంలో ఏరియా కమిటీ మెంబర్ గా పదోన్నతి పొంది సిర్పూర్ దళానికి డిప్యూటీ కమాండర్ గా పనిచేశాడు. 1989 సంవత్సరంలో చౌదరి ఆంకుభాయి ఏ అనితక్క ని వివాహం చేసుకున్నాడు. ఆ తరువాత పార్టీ అతడిని 1995 వ సంవత్సరంలో టెక్నికల్ డిపార్ట్మెంట్ కి బదిలీ చేసి పట్టణ ప్రాంతానికి పార్టీ పని నిమిత్తం పంపించారు.
2002 సంవత్సరంలోగా పదోన్నతి పొంది తిరిగి లోని టెక్నికల్ డిపార్ట్మెంట్ కి బదిలీ అయ్యాడు. 2007 సంవత్సరంలో పార్టీ అతడిని నార్త్ బస్తర్ టెక్నికల్ డిపార్ట్మెంట్ కి ఇంచార్జ గా నియమించింది. 2023 సంవత్సరంలో ఇతనికి గా పదోన్నతి లభించింది. లొంగిపోయేంతవరకు లచ్చన్న అక్కడే పనిచేస్తున్నాడు. ఆత్రం లచ్చన్న పై తెలంగాణ లోని వివిధ జిల్లాలలో 35 కేసులు నమోదచేబడ్డాయి.

2. చౌదరి ఆంకుభాయి ఏ అనితక్క ఏ లక్ష్మి, ఆత్రం లచ్చన్న ఏ గోపన్న, వయస్సు: 55 సంవత్సరాలు, కులం : (ఆరే) , ఆగరగుడా గ్రామం, బెజ్జూర్ మండలం, కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం. డివిజన్ టెక్నికల్ టీం, నార్త్ బస్తర్ ఛత్తీస్గఢ్.
అనితక్క 1988 వ సంవత్సరంలో తన అన్న చౌదరి చిన్నన్న ప్రోత్సాహంతో దళ సభ్యురాలిగా చేరి సిర్పూర్ దళం లో పనిచేసింది. అలా సిర్పూర్ దళంలో పనిచేస్తుండగా సిర్పూర్ దళం డిప్యూటీ కమాండర్ గా పనిచేస్తున్న ఆత్రం లచ్చన్నని వివాహం చేసుకుంది. 1995 వరకు సిర్పూర్ దళంలోనే పనిచేసి 1995 లో తన భర్తతో పాటు పట్టణ ప్రాంతానికి బదిలీ అయింది. 2002 సంవత్సరంలో పదోన్నతి పొంది తిరిగి టెక్నికల్ డిపార్ట్మెంట్ కి తన భర్త తోపాటుగా బదిలీ అయ్యింది. 2007 సంవత్సరంలో అనితక్క నార్త్ బస్తర్ టెక్నికల్ డిపార్ట్మెంట్ కి బదిలీ అయ్యింది. లొంగిపోయేంతవరకు నార్త్ బస్తర్ టెక్నికల్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తుంది. చౌదరి ఆంకుభాయి పై కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా లో 14 కేసులు నమోదచేబడ్డాయి.

**మీ ఊరికి రండి!** మావోయిస్టులకు పోలీస్ వారి ఆహ్వానం!!
రామగుండం కమిషనరేటు పోలీసు శాఖ తరుపున, అజ్ఞాతములో ఉన్న మావోయిస్టులను జన జీవన స్రవంతి లోకి రావాలిసినది గా కోరుచున్నాము. తెలంగాణ మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి రావాలని, తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాము. –అజ్ఞాత మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి వచ్చినట్లయితే, తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టులకు ఇచ్చే పునరావాస పథకాలు మరియు ఇతర సహాయ సహకారాలు అందిస్తుంది. వారు స్వతంత్రంగా జీవించే విధంగా ప్రభుత్వం వారికి అన్నివిధాల తోడ్పాటును అందిస్తుంది.
–లొంగిపోయిన సభ్యులకు జీవనోపాధి పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని ప్రతిఫలాలను అందజేయడానికి రామగుండం కమిషనరేటు



పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది అని హామీ ఇస్తున్నాం.
ప్రజా సంఘాల ముసుగులో –దందాలు
–కొంతమంది వ్యక్తులు ప్రజా సంఘాల ముసుగులో శాంతి భద్రతలకు భంగం కలిగించే రీతిలో వ్యవహరిస్తున్నారు. అలాంటి వారిపై పోలీసుల నిఘా కొనసాగుతుంది. వారు శాంతి భద్రతలకు విఘాతం కలిగించినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి. యువత మరియు ప్రజలు ఇటువంటి వారికి దూరంగా ఉండాలి.

**మావోయిస్టులకు నేటి యువత దూరం**

–ప్రస్తుత సమాజంలో యువత చైతన్యవంతంగా వ్యవహరిస్తున్నది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు వారు దూరంగా ఉంటున్నారు. మావోయిస్టు పార్టీలోకి రిక్రూట్మెంట్ పూర్తిగా తగ్గిపోయింది. చదువుతున్న వారు ఎవరు మావోయిస్టు పార్టీలోకి వెళ్ళడం లేదు.
కాలం చెల్లిన సిద్ధాంతం మావోయిజం
–నేటి ప్రపంచంలో మావోయిజం కాలం చెల్లిన సిద్ధాంతంగా మిగిలిపోయినది. హింసను ప్రేరేపించే సిద్ధాంతాన్ని ప్రజలు తిరస్కరించారు. ప్రపంచంలోని అనేక దేశాలలో ఈ మావోయిజం కనుమరుగైపోయింది.

**పోరు వద్దు!! – ఊరు ముద్దు!!**

ఆయుధాలను మరియు అజ్ఞాతాన్ని వీడండి!! – జనజీవన స్రవంతిలో కలవండి!! ఈ పత్రిక సమావేశంలో మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు,జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, కోటపల్లి ఎస్సై రాజేందర్, నీల్వాయి ఎస్సై శ్యాం పటేల్, సిబ్బంది పాల్గొన్నారు

## సమాజాన్ని మార్చే శక్తి మీడియాకు ఉందని, పక్షపాతం లేకుండా వాస్తవాలను బయటకు తీసుకోరావాలి.

### అంబేద్కర్ భవన్లో వార్తలాప్ మీడియా వర్క్ షాప్ పాల్గొన్న చేవెళ్ల పార్లమెంటరీ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ప్రభుత్వానికి, ప్రజలకు వారధి మీడియా,కలెక్టర్ ప్రతీక్ జైన్.





**వికారాబాద్, జులై 15,అక్షరం ప్రతినిధి:**
వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో మంగళవారం కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వార్తలాప్ మీడియా వర్క్ షాప్ ను నిర్వహించారు. వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతికూల వార్తలతోనే కాకుండా సానుకూల వార్తలతో కూడా సమాజంలో మార్పు తీసుకురావొచ్చన్నారు. రాజకీయాలను రాజకీయ నాయకులే మాట్లాతారు కాబట్టి మీడియా ప్రతి నిధులు తమ వ్యక్తిత్వాన్ని కాకుండా ప్రజల అభిప్రాయాలను, వాస్తవాలను బయటకు తీసుకురావాలని ఆయన తెలిపారు. దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని, భారత ప్రభుత్వం ఈ దేశాభివృద్ధితో పాటు తెలంగాణను కూడా అభివృద్ధి చెస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మీడియా కృషి చేయాలని దీని వల్ల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ... ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా మీడియా పాత్ర ఉండాలన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చే విధంగా వార్తల ద్వారా సహాయ పడేందుకు మీడియా పాత్ర పోషించాలని కలెక్టర్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## మహిళా శక్తి సంబురాలను విజయవంతం చేయాలి – జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై -15 అక్షరం న్యూస్**

బుధవారం పెద్దపల్లి జిల్లా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరిగే మహిళా శక్తి సంబరాలు సభను విజయవంతం చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం 10 గంటలకు పెద్దపల్లి లోని స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అధ్యక్షతన మహిళా శక్తి సంబరాలు జరుగుతున్నాయని, ఈకార్యక్రమానికి గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, దుదిళ్ళ శ్రీధర్ బాబు సీతక్క హాజరు కానున్నారని తెలిపారు. మహిళా సాధికారత కోసం బ్యాంకు లింకేజీ చెక్కులు వడ్డీ రాయితీ చెక్కులు, లోన్ బీమా, ప్రమాద బీమా చెక్కులను మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో పంపిణీ చేయనున్నారని, పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని మహిళా సంఘ సభ్యులు అందరూ సకాలంలో హాజరై సభను విజయవంతం చేయాలని గ్రామీణ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రామగుండం కార్పొరేషన్‌లో వందరోజుల కార్యాచరణలో అంబరాన్ని అంటుతున్న సంబరాలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గత 15 రోజులుగా రామగుండం కార్పొరేషన్ లో వందరోజుల కార్యాచరణ కార్యక్రమాలు పండగ వాతావరణం తలపిస్తున్నాయి. మున్సిపల్ అధికారులు సిబ్బందితో కలిసి ప్రతి వీధి డివిజన్ తిరుగుతూ కార్యాచరణలోని అంశాలను వివరిస్తూ ర్యాలీలు తీస్తూ బ్యానర్లు కట్టి నినాదాలు చేస్తూ సమావేశాలు ఏర్పాటు చేస్తూ ప్రజలతో మమేకమవుతున్న తీరు సంబరాలను తలపిస్తోంది. రోజురోజుకు ఉత్సాహంగా మున్సిపల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి పోటీ పడుతున్నారు. పేద మహిళలు సభ్యులుగా కొత్త స్వశక్తి సంఘాలు ఏర్పాటు చేయాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పలు కార్యక్రమాలను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్డు లోని మహిళా స్వశక్తి భవన్ లో నిర్వహించిన స్టేక్ హోల్డర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘాలలో చేరడం వలన ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం పొంది పేద మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సంఘాలలో చేరిన మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రయోజనాలను వివరించారు. అంతకుముందు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట ప్రజా మరుగు దొడ్డి ని పరిశీలించారు. ఆవరణ పరిశుభ్రం చేయించారు. అనంతరం గౌతమి నగర్ కంపోస్ట్ యార్డ్ లో కొనసాగుతున్న వాల్ ఆర్ట్ పెయింటింగ్స్ పరిశీలించారు. డప్పు చప్పుళ్లతో రమేష్ నగర్ లో తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై ఇంటింటా అవగాహన కల్పించారు. ఎన్ టి ఆర్ నగర్ లోని మురుగు నీటి కాలువలో పూడిక తొలగింపు కార్యక్రమాన్ని కూడా పర్యవేక్షించారు. లక్ష్మీ నగర్ లోని వీధి వ్యాపారులకు పి ఎం స్వనిది పథకం గురించి వివరించారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు కుమార స్వామి , నాగ భూషణం, కిరణ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , వార్డు అధికారులు, మెప్మా టి ఎం సి మౌనిక, సి ఓ లు ఊర్మిళ, శ్వేత, శమంతకమణి, మెప్మా ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనల ప్రకారం విధులు పకడ్బందీగా నిర్వహించాలి

### ..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోర్టు కేసుల్లో స్పష్టమైన కౌంటర్ సకాలంలో దాఖలు చేయాలి
### ఏఐ టూల్స్ వినియోగం ద్వారా మరింత మెరుగ్గా విధుల నిర్వహణ
### కోర్టు కేసులు, ఆర్.టి.ఐ. దరఖాస్తులు, ప్రజావాణి, ప్రజాదర్భార్ దరఖాస్తుల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి, ప్రతినిధి జూలై -15 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లాలో అధికారులు నిబంధనల ప్రకారం విధులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హై కోర్టు కేసులు, ఆర్.టి.ఐ. దరఖాస్తులు, ప్రజావాణి, ప్రజా దర్బార్ దరఖాస్తుల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ్ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి కోర్టు కేసులను సరిగ్గా ఫాలో కాకపోవడం వల్ల ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు వస్తున్నాయని, ప్రతి శాఖ తమ పరిధిలో కోర్టు కేసులను ఎప్పటికప్పుడు ట్రాక్ చేయాలని, సరైన కౌంటర్ సకాలంలో ఫైల్ చేయాలని, మన దగ్గరి నుంచి కేసు సంబంధించిన డాక్యుమెంట్స్ ఫైల్ చేయాలని అన్నారు. సమాచార హక్కు చట్టం కింద వచ్చే దరఖాస్తులకు నిబంధనల ప్రకారం సమాధానం సకాలంలో పంపాలని, ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్ ఉండవద్దని అన్నారు. దిశ సమావేశం సంబంధించిన మీటింగ్ పై తీసుకున్న చర్యలు రిపోర్ట్ రేపటి వరకు డి.ఆర్.డి.ఓ కార్యాలయానికి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రోటోకాల్ సంబంధించి చెక్ లిస్ట్ ప్రతి శాఖ పంపాలని అన్నారు. ప్రతి నెలా జిల్లా అధికారులు తమ టూర్ డైరీ వివరాలు, ఓవరాల్ యాక్టివిటీ కలెక్టరేట్ హెచ్ విభాగానికి సమర్పించాలని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో శాఖపరమైన లక్ష్యాలు, వాటి సాధనకు తయారు చేసుకున్న ప్రణాళికలు రిపోర్ట్ అందించాలని అన్నారు. ఔట్ సోర్సింగ్ , కాంట్రాక్ట్ పద్ధతులలో సిబ్బంది నియామకం సంబంధించి ప్రతి అంశాన్ని కలెక్టరేట్ దృష్టికి తప్పనిసరిగా తీసుకొని రావాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సజావుగా నియామకం జరిగేలా చూడాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎక్కడా కూడా అవినీతి ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఏఐ టూల్స్ వాడుతూ మన కార్యాలయ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. చాట్ జి.పి.టి, నోట్ బుక్ ఎల్ ఎం వంటి టూల్స్ ఉపయోగం ద్వారా తక్కువ సమయంలో మరింత మెరుగ్గా పని చేయవచ్చని, దీని పై జిల్లా అధికారులు అవగాహన పెంచుకొని సిబ్బందికి నేర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారిగా బి శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

### .... హనుమకొండకు దోమ ఆగిరెడ్డి బదిలీ



**పెద్దపల్లి ప్రతినిధి జులై 15 అక్షరం న్యూస్‌బీ**

పెద్దపల్లి జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా బి శ్రీనివాస్ కలెక్టరేట్లోని డిఏఓ కార్యాలయంలో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డీఈవోగా పనిచేస్తున్న దోమ ఆదిరెడ్డి హనుమకొండ వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో హుస్నాబాద్ వ్యవసాయ శాఖ ఉపసంచాలకులుగా పనిచేస్తున్న బి శ్రీనివాస్ డిడిఏ గా పదోన్నతి పొంది ఇక్కడ డీఈవోగా బదిలీపై వచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బి శ్రీనివాసును, బదిలీపై వెళ్తున్న ఆదిరెడ్డిని పలువురు రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యోగ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థి దశను దిశను మార్చేది చదువు ఒక్కటే.

### –గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు.
### హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి.





**హుస్నాబాద్/సిద్దిపేట జులై 15(అక్షరం న్యూస్)**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంజిల్లెల్లగడ్డ బాయ్స్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కాలేజ్ విద్యార్థులకు క్రమశిక్షణ, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్, బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి, హుస్నాబాద్ షీటీమ్ బృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియా, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మికుల పనిచేసే చోట వేధింపులు, గుడ్ టచ్ బాడ్ టచ్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు, సైబర్ నేరాలు సైబర్ బెదిరింపులు, మైనర్ డ్రైవింగ్, అపరిచిత వ్యక్తుల పట్ల ఉండవలసిన జాగ్రత్త చర్యలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఎవరన్నా అవహేళన చేసినట్లు మాట్లాడినా అసభ్యకరంగా మాట్లాడిన ఇలాంటి వేధింపులకు గురిచేసిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్,కాలేజ్ ప్రిన్సిపల్ రాజు మరియు ఉపాధ్యాయులు,హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ తరహాలోని కంటి శస్త్ర చికిత్సలు

**డా. శ్రీధర్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, సూపరింటెండెంట్**







**పెద్దపల్లి ప్రతినిధి జులై 15 అక్షరం న్యూస్**

జులై 15: పెద్దపల్లి లో 15లక్షల వ్యయంతో గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ గారి ఆర్థిక సహాయం తో ఏర్పాటు చేసిన కంటి శస్త్ర విభాగం సమర్థవంతంగా పని చేస్తుందనీ, సుమారుగా నెలకు 100 %-% 150 కంటి ఆపరేషన్స్ జరుగుచున్నవి. ఇప్పటి వరకు దాదాపు 1200మందికి డా. సబిహ మరియు డా. సింధూర లు విజయవంతంగా ఆపరేషన్స్ నిర్వహించారారని తెలిపారు. ఈ ఆపరేషన్ లో మనం కార్పొరేట్ ఆసుపత్రి లో వాడే నాణ్యమైన ఇంపోర్టెడ్ లెన్స్ లను ఉపయోగిస్తున్నామని, గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ గారి సహకారంతో ఇప్పటి నుంచి ఆపరేషన్ అయిన ప్రతి పేషెంట్ కి ఉచితంగ కరెక్షన్ గ్లాస్సెస్ (కళ్ళద్దాలు) ఇవ్వబడిననని,ఇట్టి సౌకర్యాన్ని ప్రజలు పెద్ద ఎత్తులో ఉపయోగించుకోవాలని డా. శ్రీధర్, సూపరింటెండెంట్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, పెద్దపల్లి ఒక ప్రకటన లో తెలిపారు.

# పిఆర్ టియుటిఎస్ జిల్లా అధ్యక్షులుగా గండు కృష్ణమూర్తి

**... ప్రధాన కార్యదర్శిగా కానుగంటి శ్రీనివాస్**

**పెద్దపల్లి ప్రతినిధి జులై 15 అక్షరం న్యూస్**



పి ఆర్ టి యు టి ఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షులుగా గండు కృష్ణ మూర్తి, ప్రధాన కార్యదర్శిగా కానుగంటి శ్రీనివాస్ లను నియమిస్తూ సంఘ రాష్ట్ర శాఖ అధ్యక్షులు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ పనిచేస్తున్న కృష్ణమూర్తి నాలుగు సంవత్సరాలుగా జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి కొనసాగుతూ అధ్యక్షులుగా నియమితులవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. కాగా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ ఆరెంద ఉన్నత పాటశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. తమ నియామకం పట్ల రాష్ట్ర శాఖకు, కష్టంలో ఉన్నప్పుడు సంఘానికి వెన్ను దన్నుగా నిలిచిన మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు, జిల్లా, రాష్ట్ర భాద్యులకు, ప్రాథమిక సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సంఘ పటిష్టతకు అందరిని కలుపుకొని పోతామని తెలిపారు.

# ఏజెన్సీ హెచ్ఎంలకు ఝలక్ ...! ఏడుగురికి షోకాజ్ నోటీసులు

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూలై 15 (అక్షరం న్యూస్)**




ఏజెన్సీలోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న పలువురు ప్రధానోపాధ్యాయులకు విద్యాశాఖ ఝలక్ ఇచ్చింది. విధుల్లో నిర్లక్ష్యం వహించారన్న ఆరోపణల నేపథ్యంలో కొత్తగూడ మండలానికి చెందిన ఐదుగురు,గంగారం మండలానికి చెందిన ఇద్దరు మొత్తం ఏడుగురు ప్రధానోపాధ్యాయులకు మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రవీందర్ రెడ్డి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వారి పనితీరుపై వివరణ ఇవ్వాలంటూ అధికారిక ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం కొత్తగూడ మండల కేంద్రంలో మండల విద్య శాఖ అధికారి గుమ్మడి లక్ష్మినారాయణ ఓ ప్రకటనలో మాట్లాడుతూ.. పాఠశాలలలో పేస్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా విద్యార్థుల హాజరును నమోదు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని గుర్తించారు.ఉదయం 10 గంటల సమీక్షలో స్పష్టమైన ఆదేశాలున్నప్పటికీ, సాయంత్రం 4:30 వరకు ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.పీ.యూ.పీ.ఎస్ గోపాలపురం, మాసంపల్లి,కార్లాయి, దుర్గారం,ఆదిలక్ష్మీపురం, గంగారం మండలంలో బావురుగొండ,తల్లాగుంపుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యంతో వ్యవహరించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా విద్య శాఖ అధికారి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. విద్యార్థుల హాజరు లెక్కలే భవిష్యత్‌కు ఆధారాలని అన్నారు. వాటిలో అలసత్వం తగదన్నారు. డిజిటల్ పద్ధతుల్లో అంకిత భావంతో వ్యవహరించకపోతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వెంటనే రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని ఆదేశించి షోకాజ్ నోటీసులు జరిచేశారు ఈ చర్యలతో కొత్తగూడ మండలంలోని మిగతా పాఠశాలల్లో సైతం అప్రమత్తత పెరిగింది. ఎప్పుడైనా తనిఖీలు రావచ్చన్న ఉత్కంఠ నెలకొంది. సి.ఆర్.పి లు డీఈఓ కార్యాలయం నుంచి ఆదేశాలపై ఒక్క నిమిషం ఆలస్యం చేసినా ప్రశ్నించే స్థితి వచ్చిందన్న చర్చ టీచర్లలో జరుగుతోంది

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ కార్యాచరణ**

**సాధారణ ప్రసవాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలి**

**వైద్య ఆరోగ్య శాఖ పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై -15 అక్షరం న్యూస్**



ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్య శాఖ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.టీబీ ముక్త్ భారత్, గర్భిణీ మహిళల ఆరోగ్యం, సీజనల్ వ్యాధుల నియంత్రణ అంశాలపై చర్చించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మన జిల్లాలో ఎక్కడ డెంగ్యూ, మల్లేరియా కేసు వచ్చినా పరిసర ప్రాంతాల్లోని 50 ఇండ్లకు ఫీవర్ సర్వే నిర్వహించాలని ˜లెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం క్రింద లక్షణాలు గల ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షల నిర్వహించాలని అన్నారు. 102 వాహనాల ద్వారా గర్భిణీ మహిళలకు సకాలంలో చెక్ అప్ జరిగేలా చూడాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో అధికంగా సీజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నాయని, వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మొదటి కాన్పు మహిళలకు మొదటి నుంచి సాధారణ ప్రసవాలు వైపు ప్రోత్సాహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అధికంగా జరిగేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులకు ఓరియంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహించడం హర్షనీయం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**చందానగర్ జూలై 15 అక్షరం ప్రతినిధి**







కులమతాలకు అతీతంగా ఐక్యతతో ముందుకు సాగుతేనే రాజకీయ మనుగడ సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఆది శ్రీనివాస్ అన్నారు. మున్నూరు కాపులకు రాజకీయ పార్టీల తరహాలో ఓరియంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహించడం శుభ పరిణామనీ అన్నారు. బడుగు బలహీన వర్గాలు ఏకతాటిపై రావాల్సిన అవసరం ఉందని అన్నారు. చందానగర్ లోని సుప్రజ గార్డెన్స్ లో మంగళవారం మున్నూరు కాపులకు ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ తరగతుల సదస్సుకు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కార్యక్రమానికి మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూడా ఇలాంటి శిక్షణా తరగతులను నిర్వహించామని అన్నారు. మున్నూరు కాపుల నాయకత్వం గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు. ఆత్మ గౌరవ భవనం కోసం గత ప్రభుత్వం మంజూరు చేసిన ఐదు కోట్ల రూపాయలు తిరిగి మున్నూరు కాపు భవనం నిర్మాణం కోసం మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, అదే విధంగా అందులో మున్నూరు కాపులు పేరు చివరన పటేల్ అని వచ్చేలా గెజిట్ లో నమోదు అయ్యేలా కృషి చేస్తానని ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా మున్నూరు కాపుల సంక్షేమం కోసం సంఘ నిర్మాణం కార్యక్రమం ఉంటుందని అన్నారు.

వామపక్షాలు తదితర పార్టీల తరహాలో మున్నూరు కాపులకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించడం మున్నూరు కాపు సంఘానికే గర్వకారణం అని అన్నారు. టిఎస్పీ పిసి మాజీ సభ్యులు విటల్, జలమండలి కార్పొరేషన్ మాజీ చైర్మన్ వి.ప్రకాష్, రౌతు కనకయ్య, మున్నూరు కాపుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్ ససాలా ఓరియంటేషన్ శిక్షణా తరగతులలో వివిధ అంశాలపై బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, అపెక్స్ కమిటీ సభ్యులు మీసాల చంద్రయ్య, తూడి ప్రవీణ్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ లు డాక్టర్ బుక్క వేణుగోపాల్, డాక్టర్ జెఎన్ వెంకట్, చల్లా హరిశంకర్, మహిళా వింగ్ ప్రెసిడెంట్ బండి పద్మ, కోశాధికారి సత్యనారాయణ ప్రసంగించగా, ఉపాధ్య క్షులు వాసాల వెంకటేశ్వర్లులు రాష్ట్రంలోని నియోజకవర్గ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాలలో జిల్లా వైద్యాధికారి సుడిగాలి పర్యటన

**మహబూబాబాద్ జిల్లా /గంగారం / జూలై15(అక్షరం న్యూస్)**





గంగారం మండలం లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఏజెన్సీ ప్రాంతాలలో సుడిగాలి పర్యటన చేశారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఏజెన్సీ ప్రాంతంలోని కోమట్ల గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని దుబ్బగూడం, కామారం,మర్రిగూడెం, కోమట్ల గూడెం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది యొక్క రికార్డులను పరిశీలించి తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్షాకాలం సీజన్లో ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజలకు సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించే కార్యక్రమాలను క్షేత్రస్థాయి సిబ్బంది కల్పించాలని వారికి అవసరమైన సలహాలు సూచనలను ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ఏజెన్సీ ప్రాంతాలలో నివసించే ప్రజలకు కీటక జనిత వ్యాధుల పైన అవగాహన కల్పించి ఒకవేళ ఎవరికైనా మలేరియా, డెంగ్యూ, పాజిటివ్ నిర్ధారణ అయితే వారికి పూర్తిస్థాయి చికిత్స అందించలని ఆయన తెలిపారు. అంతేకాకుండా అసంక్రమణ వ్యాధుల పైన 30 సంవత్సరములు దాటిన వారందరికీ రక్తపోటు,షుగర్ వ్యాధుల పైన స్క్రీనింగ్ చేసి ఒకవేళ నిర్ధారణ జరిగినట్లయితే వారికి క్రమం తప్పకుండా మందులను అందించాలని ఆయన పేర్కొన్నారు, ఆయుష్మాన్ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్ ఎల్ హెచ్ పి లు గ్రామాలలో క్యాంపులను ఏర్పాటు చేసి ఆర్డిటి పరీక్షలను నిర్వహించాలని తెలిపారు. అనంతరం కోమట్ల గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిన్నటి దినము ప్రసవించిన బాలింత రాలు యొక్క ప్రసవానంతరం తీసుకోవలసిన జాగ్రత్తలను, సూచనలను అందించారు.ఈ కార్యక్రమంలో కోమట్ల గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సాయినాథ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్ ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ సూపర్వైజర్ రత్నకుమారి స్థానిక ఎమ్మెల్యే హెచ్. పి. లు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే బాధ్యత అధికారులదే

**మహిళ శక్తి పథకం కింద మహిళలకు పెట్రోల్ బంకులు సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు.**

**చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**

**వికారాబాద్, జులై 15,అక్షరం ప్రతినిధి:**




కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను అధికారులుఅందరు సమన్వయముతో పనిచేసి లబ్ధిదారులకు అందించాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం కాలెక్టర్ కార్యాలయంలోని సమావేశము హాలు నందు జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్య గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయం,గ్రామీణ అభివృద్ధి, బ్యాంకర్లు, పంచాయతీ రాజ్,శిశు సంక్షేమం,పౌర సరఫరాలు, పరిశ్రమలు, పశు సంవర్ధ క, వెటర్నరీ, మిషన్ బగీరథ, రూరల్ వాటర్ సప్లై, నేషనల్ హై వే, గృహ నిర్మాణ శాఖ, మార్కెటింగ్, అటవీ,ఇరిగేషన్, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖ ల అధికారులతో వారు చేపట్టిన పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎం.పి. కొండా విశ్వే శ్వర్ రెడ్డి మాట్లాడుతూ, బ్యాంకర్లు జిల్లాలో కేటాయించిన లక్ష్యం మేరకు అన్ని రంగాలకు విరివిగా రుణాలను అందించాలన్నారు.వచ్చిన దరఖాస్తులన్నింటిని పరిష్కరించే విధంగా పంట రుణాలు, ప్రాధాన్యత, ప్రాధాన్యేతర రంగాలకు విరివిగా రుణాలు అందించాలని సూచించారు. గ్రామీణ అభివృద్ధి క్రింద జిల్లాలో 1,86 ,179 లక్షల జాబ్ కార్డ్ లు జారీ చేయడం జరిగిందన్నారు. గత మూడు మాసాలుగా ఉపాధి హామీ పథకం కింద పని దినాలు కల్పించి రోజుకు రూ. 307/- రూపాయల చొప్పున మొత్తం 91.83 కోట్ల రూపాయలను కూలీలకు దినసరి భత్యం అందించడం జరుగుతుందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో వన మహోత్సవం కార్యక్రమం క్రింద నర్సరీలు, ప్లాంటింగ్, ఫిట్టింగ్, మెయింటెనెన్స్ తదితర పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేగాక జిల్లాలో3815 మందికి వృద్ధాప్య,వితంతు తదితర పెన్షన్లు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో మహిళా శక్తి పథకం కింద పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నిధులతో వ్యవసాయ శాఖలో ఒక లక్షా అరవై వేల మంది రైతులను గుర్తించి 490 కోట్ల రూపాయలు పి ఎం కిసాన్ క్రింద అందించడం జరిగిందన్నారు. సరిపోను యూరియా అందుబాటులో ఉందన్నారు. పంట పొలాల మట్టి నమూనాల సేకరించి సాయిల్ హెల్త్ క్రింద హెల్త్ కార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో ఎన్ సి డి కార్యక్రమం కింద మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేయడం జరుగుతుందని, జిల్లాలో 223 పి హెచ్ సి లు, 104 పల్లె దవఖానాలు ద్వారా ప్రజలకు మేలైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 19 కేజీబీవీ పాఠశాలల్లో 6154 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు.గత సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో 74% ఫలితాలను సాధించినట్లు తెలిపారు.అన్ని పాఠశాలల్లో కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం క్రింద నాణ్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలతో పాటు యూనిఫాం లను అందించడం జరిగిందని తెలియజేశారు.శిథిలావస్థలో ఉన్న పాత పాఠశాలలో అవసరమైన మరమ్మతులు పూర్తి అయ్యాయని, అలాగే మరుగుదొడ్లు మరమ్మతులు చేపట్టామన్నారు.మిషన్ భగీరథ ద్వారా జిల్లాలోని 594 గ్రామపంచాయతీలు,హాబిటేషన్ లకు ఇంటింటికి నల్లాల ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరును అందించడం జరుగుతుందన్నారు. అవసరమైన బోరుబావులను మరమ్మతులు చేయించి



నీటిని అందించినట్లు ఆయన తెలిపారు.ప్రధాన్ మంత్రి గ్రామ సడక్ యోజన కింద పెండింగ్‌లో ఉన్న రహదారి పనులు వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు పరస్పర సహకారంతో ప్రతిపాదించిన లక్ష్యాలను సాధించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసే దిశగా పనిచేయాలని అన్నారు.అవసరమైతే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు వారి శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చెవెళ్ల పార్లమెంట్ సభ్యులు సంరక్షిస్తున్నారని తెలిపారు.జిల్లాలో మొత్తం 25 శాఖలు చేపడుతున్న కార్యక్రమాలను సమీక్షించడం జరుగుతుందన్నారు.జిల్లాలో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ డి ఎ శ్రీనివాస్,దిశ కమిటీ సభ్యులు అంతారం లలిత, మిట్ట పరమేశ్వర్ రెడ్డి, వడ్ల నందు, జానకిరామ్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నా

## ఎస్సైని సన్మానించిన ముదిరాజ్ సంఘం సభ్యులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 15 అక్షరం న్యూస్:**
రామగిరి మండల పోలీస్ స్టేషన్ కు నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ తాడేవేన శ్రీనివాసుని మంగళవారం సెంటినరీ కాలనీ ముదిరాజ్ సంఘం సభ్యులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నేడు జరిగే పెద్దమ్మ తల్లి బోనాలకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు నూనె రాజేశం, ఎద్దు కుమార్, అధ్యక్షులు నూనె రామచందర్ , ఉపాధ్యక్షులు చిట్టి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి బట్ట రాములు ,క్యాషియర్ మత్త మారి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ సాగుతో అత్యధికంగా ఆదాయం వచ్చే పంట ..


### – జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జులై 15 /తల్లాడ (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలంలోని తెలగారం గ్రామము లోనీ దేవరపల్లి భాస్కర్ భూమిలో చేపట్టిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ ప్రోగ్రామ్లో జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన్, ఉద్యాన అధికారి నగేష్, వ్యవసాయ అధికారి తాజుద్దీన్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఆయిల్ పామ్ పంట లాభదాయకమని ఒకసారి నాటితే 30 సంవత్సరం ల వరకు ఆదాయాన్ని ఇచ్చే పంట అని,కోతుల నుండి ప్రకృతి వైపరీత్యాల నుండి హాని లేని పంట అని,చీడ పీడలు తక్కువగా ఆశించే పంట అని,మార్కెటింగ్ సౌకర్యం ఉన్న పంట అని తెలిపారు. ప్రభుత్వం 200 రూపాయల విలువ గల మొక్కని రాయితీ మీద 20 రూపాయల కి ఇవ్వడం తో పాటు 4 సంవత్సరం ల పాటు నిర్వహణ ఖర్చుల కింద ప్రతి సంవత్సరం ఎకరాకు 4200 చొప్పున ఇస్తుంది. ఆయిల్ పామ్ పంటకు ఎస్సీ ఎస్టీలకు లకు 100 శాతం, బీసీలకు చిన్న సన్న కారు రైతులకు 90 శాతం,ఇతరులకు 80 శాతం రాయితీ పై డ్రిప్ పరికరాలు ఇవ్వడం జరుగుతుందని. ఈ అవకాశాన్ని రైతులు అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు మృతి



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 15 అక్షరం న్యూస్ :**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొప్పుల రంగారావు (90) మంగళవారం హైదరాబాదులో మృతి చెందాడు. ఈయన గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేసిన రంగారావు సార్ ఆ కాలంలోనే మంచి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పేరు తెచ్చుకున్నారు. ఈయన మృతి పట్ల మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు సంతాపం వెలబుచ్చారు.

# ఖమ్మంలో ఉద్రిక్తత..ఎస్సీ మోర్చా నేతపై దాడి..

## భట్టి వ్యాఖ్యలపై నిరసన... కాంగ్రెస్ కార్యకర్తల దాడి కలకలం..
## శాంతియుత ఆందోళన హింసాత్మకంగా మారిన ఘటన.
## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు.

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 15 (అక్షరంన్యూస్)**
ఖమ్మం నగరంలో అభ్యర్థుల విగ్రహం వద్ద భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతులకు దారితీసింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు గుండాలు ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పై అమానుషంగా దాడి చేయడంతో తీవ్ర గాయాలు పాలయ్యారు. సోమవారం జరిగిన ఈ దాడిలో గాయాల పాలైన కొండేటి శ్రీధర్ ఖమ్మం లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్రాధ్యక్షుడు రామచంద్ర రావుపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క చేసిన అనుచిత వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు ఖమ్మం నగరంలో పెద్దఎత్తున నిరసన చేపట్టారు.అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ స్వయంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నేతలు భట్టి వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. సంఘటన స్థలానికి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలిరావడంతో అక్కడ ఘర్షణాత్మక వాతావరణం ఏర్పడింది.

లి ఆందోళన శాంతిభద్రతలకు సవాల్%ఔ% కాంగ్రెస్ వర్గం దాడి.నిరసన కార్యక్రమం కొనసాగుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు అనుచులు అక్కడికి చేరుకొని తీవ్ర ఆగ్రహంతో బీజేపీ వర్గాలపై దూశనలు ప్రారంభించారు. పరిస్థితి క్షణాల్లో వేడెక్కి తీవ్ర ఘర్షణకు దారితీసింది. ఈ హడావుడిలో కాంగ్రెస్ అనుచులు కొండేటి శ్రీధర్‌పై ఫిజికల్‌గా దాడికి పాల్పడ్డారు. ఆయనకు ముఖం, భుజాల భాగాల్లో గాయాలయ్యాయి. ఈ దాడిని అక్కడే ఉన్న పోలీసులు అదుపుచేయడానికి తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది.

ఆసుపత్రిలో చికిత్స%ఔ% భాజపా నేతల పరామర్శ...గాయపడ్డ కొండేటి శ్రీధర్‌ను బీజేపీ కార్యకర్తలు వెంటనే సమీప ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నారు. అతని ఆరోగ్య పరిస్థితిపై బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు సహా పలువురు నేతలు ఆసుపత్రికి చేరుకుని పరామర్శించారు. శ్రీధర్ పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉన్నట్టు సమాచారం.

ప్రజాస్వామ్యంలో వ్యతిరేకతలకు హింస తగదు...ఈ ఘటనను బీజేపీ తీవ్రంగా ఖండించింది. భట్టి విక్రమార్క వ్యాఖ్యలపై తగిన స్థాయిలో రాజకీయంగా స్పందించాల్సిన కాంగ్రెస్ కార్యకర్తలు హింసను ఎంచుకోవడం దురదృష్టకరం అని అన్నారు. ఇకపోతే పోలీసుల తీరుపైనా విమర్శలు వస్తున్నాయి. భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొంటున్న నిరసన కార్యక్రమానికి తగిన భద్రత కల్పించడంలో పోలీసులు విఫలమయ్యారని బీజేపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి.ఈ దాడిపై బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వం తక్షణ విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. రాష్ట్ర రాజకీయాల్లో ఇలాంటి ఉద్రిక్తతలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వ యంత్రాంగం జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతి నెల ఏడవ తారీకు లోపే జీతాలు చెల్లించాలి.

### సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు భూక్య రమేష్ డిమాండ్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 15 జూలై /అక్షరం న్యూస్ :**
సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కార్మికులకు ప్రతినెల ఏడవ తారీకు లోపే జీతాలు చెల్లించాలని భూక్యా రమేష్ డిమాండ్ చేశారు . నేడు సింగరేణి అడ్డాల మీద కార్మికులతో ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడుతూ ప్రతినెల ఏడవ తారీఖు లోపే జీతాలు చెల్లించే విధంగా సింగరేణి యాజమాన్యం ప్రతి కాంట్రాక్టర్ కి నిబంధనలు ప్రకారం చెప్పినప్పటికీ 20 నుంచి 25 తారీకు లోపు చెల్లిస్తున్నారని ఫలితంగా కార్మికులు అనేక ఇబ్బందులు అయ్యి నెలవారి కట్టుకునేటువంటి అప్పులు, ఈఎంఐ , ఇంటి ఖర్చులు అనేక సమస్యలతో సతమాతమవుతున్న స్థితి ఉందన్నారు. ఆలస్యం కోసం కాంట్రాక్టర్లను కార్మికులు అడిగితే ఇష్టం వచ్చిన రీతిలో సమాధానం చెబుతున్నారన్నారు . వెంటనే అధికారులు స్పందించి ప్రతి నెల 7వ తారీకు లోపు జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వారన్నారు. ఎన్నిసార్లు పదే పదే సింగరేణి అధికారులకు, డైరెక్టర్లకి, సీఎండికి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ జీతాలు చెల్లింపు విషయంలో మార్పు రావడంలేదని భూక్య రమేష్ అన్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి ఏడవ తారీకు లోపే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ మీటింగ్లలో గూగుల్ సక్రం ,భాస్కర్, రాజేష్, రాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యాధికారి రత్న మనోహర్ ఆధ్వర్యంలో గ్రామాలలో వైద్య శిబిరం..




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 15/ తల్లాడ (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలంలోని గ్రామాల్లో ఆరోగ్య శిబిరంలు వైద్య అధికారి డాక్టర్ ఐ. రత్న మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తల్లాడ మల్లారం అన్నారుగూడెం వెంకటాపురం కిష్టాపురం బంజరాయి నూతనకల్ కేశపురం కుర్నవల్లి గ్రామాలలో ఆరోగ్య శిబిరంలు నిర్వహించారు .ఈ సందర్భంగా హాజరైన ప్రజలకు ఈ వర్షాకాలంలో నీటి నిల్వల వల్ల దోమల యొక్క అభివృద్ధి పెరిగి జ్వరాలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి మన ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి మన ఇంటి పరిసరాలలో పాత టైర్లు ,కుండలు, జాడీలు ,రోళ్ళు,కూలర్లు మొదలైన వారిలో వర్షం నీరు చేరి దోమలు అభివృద్ధి పెరిగితే జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుంది కావున మన ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ శిబిరాలలో డాక్టర్ ఎస్. శ్రీకాంత్, గోపి, మహేష్, నిష్మ విజయ్, సూపర్వైజర్ లు పెద్ద పుల్లయ్య, భద్రమ్మ, ఝాన్సీ లక్ష్మీ,ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొంగతనానికి ప్రయత్నించిన వ్యక్తి పై కేసు నమోదు




**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 15/(అక్షరం న్యూస్ ):**
–కేసముద్రం స్టేషన్ కిష్టాపురం కు చెందిన ఎస్కే కరీమ తన ఇద్దరు పిల్లలు తన తల్లితో ఇంట్లో నిద్రిస్తుండగా ఇంటికన్నె గ్రామానికి చెందిన బెజ్జం వెంకటేష్ (30) సం"ఇంట్లోకి ప్రవేశించి దొంగతనం చేయడానికి ప్రయత్నిస్తుండగా కరీమా లేచి భయంతో కెకలు వేయగా అతను ఆమెను అడ్డుకొని దాడికి పాల్పడుతుండగా కరీమ తల్లి ఇద్దరు పిల్లలు లేచి చూసి గట్టిగా కేకలు వేసేసరికి చుట్టు ప్రక్కల వారు గమనించారు. బెజ్జం వెంకటేష్ అక్కడి నుండి పారిపోతుండగా పట్టుకొని పోలీసులకు అప్పగించినట్లు కరీమ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు పక్ష పార్టీ..

## రైతు పచ్చగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది.. ఎమ్మెల్యే

## వైరా రిజర్వాయర్ ఆయకట్టుకు నీళ్లు విడుదల చేసిన...

### వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 15/ వైరా (అక్షరంన్యూస్)**
వైరా రిజర్వాయర్ ఆయకట్టుకు వేద మంత్రోత్సవాల మధ్య నీళ్లు విడుదల చేసిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ...ఈ రాష్ట్రాలలో పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చాక రైతు కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నామని ఆ ఆనందం కోసం కాంగ్రెస్ పార్టీ ఎక్కడ దాకా అయినా పోవడానికి సిద్ధంగా ఉందని కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు పక్ష పార్టీ రైతు పచ్చగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ పరిధిలోని వైరా మండల హెడ్ క్వార్టర్ లో నియోజకవర్గానికి తలమానికంగా ఉన్న వైరా రిజర్వాయర్ నుంచి ఆ యొక్క ఆయకట్టుకు సాగునీళ్లు విడుదల చేసి రైతుల 22 వేల ఎకరాలకు సాగునీరు అందించడం వల్ల ఎక్కడున్నా రైతులు వారి యొక్క ఆనందానికి అవధులు లేకుండా పోయాయని శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తెలిపారు .ఈ సందర్భంగా వైరా రిజర్వాయర్ ఆయకట్ట రైతాంగ మొత్తం నీళ్లు విడుదల చేసిన సందర్భంగా వర్షం వ్యక్తం చేశారు...ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొణిజర్ల మండల పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, దాసరి దానియేలు, రాష్ట్ర మాజీ మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పొదిల హరినాథ్, ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ దొడ్డ పుల్లయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, బోళ్ళ గంగారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బిడికే రత్నం, పమ్మి అశోక్ , మట్టూరి వెంకటేశ్వరరావు, చప్పిడి వెంకటేశ్వరరావు, పణితి శ్రీను, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, దొబ్బల సౌజన్య, పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, వెజెండ్ల సాయి , చల్లా ప్రతిభ రెడ్డి, శీలం చంద్రశేఖర్ రెడ్డి, వీరంశెట్టి సీతారాములు, దర్నా రాజశేఖర్, షేక్ సైదా, నార్వనేని అశోక్, గుత్తా రామారావు, గుత్తా కళావతి, పొట్లపల్లి శ్రీను, శీలం సురేందర్ రెడ్డి, తేళ్ళూరి వీరయ్య, గోసు రాధాకృష్ణ, తోటకూర నాగేశ్వరరావు, పల్లం రాజు, మోరంపూడి బాబు, తదితరులు పాల్గొన్నారు...



## సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు చందు నాయక్ ను హత్య చేయడం దుర్మార్గమైన చర్య...

- నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలి.
- తెలంగాణ గిరిజన సమాఖ్య (టీజీఎస్) భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ డిమాండ్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 15 జులై/ అక్షరం న్యూస్ : సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు చందు నాయక్ ను కొంతమంది దుండగులు హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని తెలంగాణ గిరిజన సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెంజిల్లా ప్రధాన కార్యదర్శిభూక్యా శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ చిన్ననాటి నుంచి కమ్యూనిస్టు భావాలను సోషలిస్టు భావాలను ఆకర్షితులై కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ అంచలంచలుగా ఎదుగుతూ సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులుగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా చందు నాయక్ పనిచేస్తున్నారన్నారు... భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాడే కమ్యూనిస్టు పార్టీ బాటలో నగరం నడిబొడ్డున భూ పోరాటాలు నిర్వహించి ఇండ్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలకై భూ పోరాటాలు నిర్వహించి పేదలకు భూములు పంచిన చందు నాయక్ ప్రజల్లో మరింత బలపడడంతో అంచలంచలుగా ఎదుగుతున్న గిరిజన ముద్దుబిడ్డను ఓర్వలేని దుర్మార్గులు కక్షగట్టి హత్యకు పాల్పడినటువంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు..ఈ సమావేశంలో గుగులోతు రామచందర్,గణేష్, నగేష్, బాలాజీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగా సీతారాములును సన్మానించిన ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 15 జులై/ అక్షరం న్యూస్ : సింగరేణిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ను టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు కోరారు. ఐఎన్టియుసి కొత్తగూడెం కార్యాలయంలో జనక్ ప్రసాద్ ను కలిసిన నాగా సీతారాములు సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చేసే పోరాటంలో తన వంతుగా సహాయం ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలోసెంట్రల్ సీనియర్ జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, కొత్తగూడెం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరావు, కార్పోరేట్ బ్రాంచ్ సెక్రటరీలు మహేష్,లలిత, స్వప్న,హేమ,ఫిట్ సెక్రటరీ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో గోరింటాకు మహెూత్సచ్వావ్



చొప్పదండి / కరీంనగర్ జులై 13 (అక్షరం న్యూస్)

మం గళవారం రోజున శ్రీశ్రీశ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయం నందు ఆషాడమాసం సందర్భంగా గోరింటాకు మహెూత్సవం జరుపుకున్నారు. ఈయొక్క కార్యక్రమంలో అర్చకులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, %శీ%మహిళలందరూ గోరింటాకును ధరించుకొని ఆటపాటలతో వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి అన్నపూర్ణ సెలక్షన్స్ గాలి అశోక్-సరిత చొప్పదండి వారి సౌజన్యంతో రిటర్న్ గిఫ్ట్స్,బహుమతులు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు దండే రమాదేవి,గుర్రం జయప్రద, గుర్రం విజయలక్ష్మి, గుర్రం అరుణ, తదితర మహిళలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 15 /వైరా (అక్షరంన్యూస్)

వైరా సబ్ స్టేషన్%ం% వైరా టౌన్ - 2, ఫీడర్ లో మరమ్మతుల కారణంగా ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 1.00వరకు చెరువు బజార్, ఎఫ్ సి %ఎశీశ్రీశీఅం%, రింగ్ రోడ్, మసీద్ రోడ్, టిఆర్ పేట, ఎన్ వి ఎస్ గార్డెన్ పరిసర ప్రాంతాలలో విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగుతుందని వైరా ఆసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ పి. కిరణ్ కుమార్ తెలిపారు.కావున గృహ, వాణిజ్య, ఇతర విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరించాలని అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ పి. కిరణ్ కుమార్ కోరారు.

## రక్తదానం చేయండి జీవితాలను కాపాడండి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 15 జులై/ అక్షరం న్యూస్ : యువత రక్తదానం ను ఆదర్శంగా తీసుకొని రక్తదానం చేసి జీవితాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు నేతృత్వంలో జిల్లా రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఇండియన్ యూత్ సెక్యూర్డ్ ఆర్గనైజేషన్ సౌజన్యంతో కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణంలో రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత రక్త పరీక్ష శిబిరాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉచిత రక్త పరీక్ష శిబిరంలో పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రజలు తమ యొక్క బ్లడ్ గ్రూప్ తెలుసుకోవడం సులభతరం అవుతుందన్నారు. దీని ద్వారా అత్యవసర సందర్భాల్లో రక్తదానం చేసేందుకు సులభంగా ఉంటుందని, అత్యవసర సమయంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని కావున ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున ఈ ఉచిత రక్త పరీక్ష శిబిరం ని ఉపయోగించుకొని తమ యొక్క బ్లడ్ గ్రూపు వివరాలను తెలుసుకోవాలని కోరారు. ముఖ్యంగా యువత రక్తదానం కార్యక్రమం ఆదర్శంగా తీసుకొని ఆపద కాలంలో రక్తదానం చేసి జీవితాలను నిలబెట్టాలని కలెక్టర్ కోరారు. ఈ రక్త పరీక్ష తేదీ కేంద్రంలో తాను కూడా రక్తపరీక్ష చేయించుకున్నానని అత్యవసర సమయంలో రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉన్నానని కలెక్టర్ తెలిపారు. ఈ ఉచిత రక్త పరీక్ష శిబిరం ద్వారా తమ బ్లడ్ గ్రూపు ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ఇలా తెలుసుకోవడం ద్వారా ఎదుటి వ్యక్తికి సహాయం చేయడమే కాకుండా తన యొక్క బ్లడ్ గ్రూప్ పై అవగాహన ఉండటం స్వీయ సంరక్షణకు కూడా ఉపయోగపడుతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు తమ యొక్క బ్లడ్ గ్రూప్ సంబంధిత వివరాలను తప్పనిసరిగా తెలుసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో వెంకటరమణ,మనోహర్, వెంకట పుల్లయ్య, డీఎస్పీ రెహమాన్, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, ఆటో డ్రైవర్లు మరియు కార్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు





## ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి







- డయల్ 100 నకు ఫోన్ రాగానే త్వరితగతిన స్పందించి బాధితులకు అండగా నిలబడాలి
- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /15 జులై /అక్షరం న్యూస్ :జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో పతకాలు పొందిన పోలీసు అధికారులు మరియు సిబ్బందిని అభినందించారు. వర్టికల్స్ వారీగా ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# చినుకు పడదు.. చింత తీరదు...

### పెద్ద పుష్యం వచ్చిన పెద్ద వానలు లేవు..

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -15(అక్షరం న్యూస్ )

ఈ ఏడాది సరిగ్గా వర్షాలు కురవటం లేదు. ముందుగానే రాష్ట్రంలోకి నైరుతి ప్రవేశించినప్పటికీ.. జూన్ నెలలో 28 శాతం లోటు వర్షపాతం నమోదైంది. జులై నెలలో ఇప్పటి వరకు 13 శాతం వర్షపాతం లోటు నమోదైందని భారత వాతావరణ శాఖ గణాంకాలు వెల్లడించాయి.వరుణుడు ముఖం చాటేయడంతో జిల్లాలో వ్యవసాయ పనులు ముందుకు సాగడం లేదు. వర్షాకాలం ఆరంభమై నెల రోజులు గడుస్తున్నా కూడా ఇప్పటి వరకు జిల్లాలో భారీ వర్షాలు కురిసి న దాఖలాలు లేవుదుక్కులు దున్ని, వరి నార్లు పోసుకుని, వేసిన ఆరుతడి విత్తనాలు మొలకెత్తడానికి రైతులు దిగు లుతో ఆకాశం వైపు చూస్తున్నారు. మురిపిస్తున్న మబ్బులు.. కదులుతున్న మేఘాలతో రైతులు తీవ్ర నిరాశ, నిస్పృహలకు గురవుతున్నారు. వర్షాలు పడక నేలలో వేసిన విత్తనాలు నేలలోనే మాడి పోయే ప్రమాదమేర్పడింది





### ముదురుతున్న వరి నార్లు.. మొలకెత్తని విత్తనాలు

వానాకాలం సీజన్‌కు రైతులు దుక్కులు దున్ని ఆరుతడి విత్తనాలు వేశారు. వర్షాలు పడక ఆ విత్తనాలు కొన్ని నేలలోనే మాడిపోగా, మరికొన్ని మొలకలు ఎండి పోతున్నాయి. జిల్లాలో అత్యధికం గా వరి సాగు కానుండడంతో చాలా మంది రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు మే నెలాఖరులో కురిసిన అకాల వర్షాలకు పచ్చి రొట్ట విత్తనాలు పొలాల్లో చల్లారు. సన్న రకం వరి ధాన్యం పంటను సాగు చేసే రైతులకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తుండడంతో చాలా మంది రైతులు సన్నాల సాగు వైపు మొగ్గు చూపారు. 60 నుంచి 70 శాతం వరకు సన్న రకం వరి పంటను పండించేందుకు వరి నార్లు పోశారు. వర్షాలు పడక పోవడంతో దుక్కులు ముందుకు సాగడం లేదు. చెరువులు, కుంటల్లో నీళ్లు అడు గంటి పోగా, వ్యవసాయ బావుల్లో కూడా నీళ్లు తగ్గు ముఖం పడుతున్నాయి. గత ఏడాది ఈ సమ యానికి వరి నార్లు ఊపందుకున్నాయి. 30 శాతానికి పైగా వరి నాట్లు పూర్తయ్యాయి. కానీ ఈ సీజన్‌లో 5 శాతం వరి నాట్లు కూడా పడని పరిస్థితి నెలకొన్నది. వరి తర్వాత అత్యధికంగా పత్తి పంటను సాగు చేస్తుండగా, కొందరు రైతులు ఇప్పటి వరకు కూడా దుక్కిలో విత్తనాలు వేయ లేదు. ఒక చినుకు పడితే విత్తనాలు విత్తాలని చూస్తున్నారు

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెన్షనర్ల నిరసన ప్రదర్శన ధర్నా

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జులై 16 /అక్షరం న్యూస్ :జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఉదయం 11 గంటలకు ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వవిశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమస్యలతో కూడిన ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ, ప్లకార్డులు పట్టుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చల్లగుళ్ళ నాగేశ్వరరావు. గౌరవ అధ్యక్షులు ఎంవీఎస్ నారాయణ, భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేసి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పెండింగ్ లో ఉన్న ఐదు డి ఆర్ లను వెంటనే ప్రకటించాలని, పి ఆర్ సి ఇవ్వాలని, %శ్రీ%రిటైర్ అయిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని, రా%జ%ష్ట్ర ప్రభుత్వం 398 రూపాయలకు పని చేసిన ఉపాధ్యాయులకు పనిచేసిన కాలానికి నోషనల్ ఇంక్రిమెంటు మంజూరు చేయాలని పెన్షన్ కు కలపాలని. సీనియర్ సిటిజనులకు బస్సు/రైలు/విమానాలలో రాయితీలు కల్పించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు ఇచ్చారు.ఈ ప్రదర్శనలో జిల్లా అధ్యక్షులు చల్లగుళ్ళ నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు ఎంవీఎస్ ఎస్ నారాయణ.భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, పెన్షనర్స్ మహిళా నాయకులు శ్రీమతి డి గ్రేస్ మేరీ, శ్రీమతి కే వరలక్ష్మి, ఏసు పాదం.




భద్రాచలం డివిజన్ ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. కోశాధికారి డి కృష్ణమూర్తి, నాళం సత్యనారాయణ ,సుబ్బయ్య చౌదరి, జివి రమణ, రమణారావు, మాదిరెడ్డి రామ్మోహనరావు, రాజబాబు, బంధు నరసింహారావు, పంపన సత్యనారాయణ ,విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, బైరు నరసింహారావు, మురళీకృష్ణ, అక్కయ్య, బి రాజు, కొండలరావు, చింతా రాధాకృష్ణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ డి వేణుగోపాల్ గారికి మెమోరాండం అందజేత

తెలంగాణ రాష్ట్ర ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పిలుపుమేరకు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన మరియు ధర్నా నిర్వహించి కలెక్టర్ వారికి కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలతో కూడిన మెమోరాండం సమర్పించి సమస్యలు పరిష్కరించాలని ఈ మెమోరాండమును కేంద్ర ప్రభుత్వానికి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి పంపించవలసినదిగా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ ని కోరారు.జిల్లా అధ్యక్షుడు చల్లగుళ్ళ నాగేశ్వరరావు. భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో పెన్షనర్లు హాజరయ్యారు.

## భద్రాద్రిలో తెలుగు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

### భద్రాచలం తెదేపా నూతన పట్టణ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

జులై 15 అక్షరం /న్యూస్ : తెలుగుదేశం పార్టీ భద్రాచలం నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం గోదావరి ఫంక్షన్ హాల్ లో జరిగినది ఈ సమావేశానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నియమించిన భద్రాచలం నియోజకవర్గం పరిశీలకులు వట్టం నారాయణ దొర ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు పోటు రంగారావు, కొడాలి శ్రీనివాస్ , కుంచాల రాజారాం, కంభంపాటి సురేష్ , పిల్లంటి దేశప్ప, అభినేని శ్రీనివాస్ , సీనియర్ నాయకులు శ్రీనివాస్ , వాసిరెడ్డి చలపతిరావు, నూతలపాటి దాసయ్య, పాల్గొన్నారు, తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమితో తెలంగాణ రాష్ట్రంలో అధికారానికి రావడం ఖాయం, భద్రాచలం నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ ప్రతి గ్రామంలో చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ ప్రజలకు ప్రయోజనకరంగా ఉన్నాయి, ప్రతి కార్యకర్త ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి రెండు దశాబ్దాలుగా అధికారం



లేకపోయినా పార్టీకి కట్టుబడి ఉండటం తెలుగుదేశం పార్టీ కుటుంబానికి మాత్రమే చెందుతుంది, అంతటి క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్తలు అదే క్రమశిక్షణతో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు, ఈ సమావేశం అనంతరం భద్రాచలం తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ని పరిశీలకులు వట్టంనారాయణ దొర సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, అధ్యక్షులుగా -తాళ్లూరి చిట్టిబాబు, ఉపాధ్యక్షులు-రేపాక రాంబాబు,

## బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

### మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్ గౌడ్

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూలై 15 :
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కాకుండా చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తుందని.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇంద్ర పార్క్ వద్ద జరిగే ధర్నాకు మండలం నుండి వివిధ వాహనాల్లో వై కుమార్ నాయకత్వంలో తరలి వెళ్లారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బీసీలకు అన్యాయం జరుగుతుందనే భవనతో బిఆర్ఎస్ ధర్నా చేపట్టిందన్నారు. పార్లమెంటులో బిల్లు ఆమోదిస్తేనే విషయం కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలుసు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేసేందుకు చేసే కుట్రేనని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గవ్వాని నాగేశ్వరరావు, బండి కుమార్, బాల్నే పరుశురాములు, ముప్పిడి సాంబ,పెరబోయిన పరుశరామ్,తదితరులు పాల్గొన్నారు.



## పెంచిన పెన్షన్ సాధనకై మందకృష్ణ నాయ కత్వంలో వికలాంగుల చేయూత పెన్షన్ దా రుల మరో పోరాటం

### జిల్లాఇంఛార్జి: మంథని సామ్యేల్ మాదిగ.



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ జూలై 15/ అక్షరం న్యూస్:ఈనెల18 న నిజామాబాద్ లోని లక్ష్మి కళ్యాణమండపంలో జరిగే విక లాంగులచేయూత పెన్షన్ దారుల సన్నాహ క సమావేశానికి సామాజిక ఉద్యమ నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథి గా హాజరుఅవుతారనిసదస్సువిజయవం తానికై జిల్లాలోని వికలాంగులు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు బోదకా లు బీడీ గీత చేనేత కార్మికులు చేయూత పెన్షన్ దారులంతా హాజరు కావాలని ఎం ఆర్ పి ఎస్ జిల్లా ఇన్చార్జి మంథని సామెల్ మాదిగ పిలుపునిచ్చారు మంగళవారం ఎ ల్లారెడ్డి పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యం లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ హా మీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6 వేలు వృ ద్దులు వితంతువుల ఇతర చేయూత పెన్ష న్ దారులకు 4 వేలు కండరాల క్షీణత వారి కి 15 వేలు ఇస్తామని ఇప్పటివరకూ ఇవ్వ కుండా మోసం చేస్తున్నదని తక్షణమే పెంచి న పెన్షన్ లను అందజేయాలని ఆయన డి మాండ్ చేశారు ఇప్పటికీ 18 నెలల పెన్షన్ బకాయిలు మనిషికి 36 వేల చొప్పున అం దజేయాలని డిమాండ్ చేశారుఆగష్టు13 న వికలాంగులుచేయూత పెన్షన్ దారులతో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహి స్తామని అందుకోసం ఈనెల18న నిజామా బాదులో జరిగేసన్నాహకసదస్సుకు మంద కృష్ణమాదిగహాజరవుతారనివికలాంగులు చేయూత పెన్షన్ దారులంతాహాజరైవిజ య వంతం చేయాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు కంతి పద్మారావు ఆదిమూలం సతీష్ కుమార్ ప్రవీణ్ ఎల్ల బాబు కొత్తోల్ల యాదగిరిబానపురం లావణ్య ఇనుగుర్తి రా జనర్సు కాస్తారిశైలేష్ వికలాంగులు పెన్షన్ దారులుతదితరులు పాల్గొన్నారు

## భద్రాచలం ఏజెన్సీలో అధిక ఫీజులు నియంత్రించాలి...

- విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి...
- జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలు 50 శాతం ఫీజులు రాయితీ ఇవ్వాలి...
- మానవహక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారికి వినతి పత్రం...



జులై 15 /అక్షరం న్యూస్ : జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు కార్పొరేట్ స్థాయి ఫీజులను అధికంగా వసూలు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని జాతీయ వినియోగదారులు మరియు మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చెట్టి జస్వంత్ భద్రాచలం విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా చెట్టి జస్వంత్ మాట్లాడుతూ భద్రాచలంలో కార్పొరేట్ స్కూల్ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, విద్య చట్టాలను కాలగర్భంలో కనిపిస్తున్నారని అన్నారు, అంతేకాకుండా భద్రాచలంలో విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆ చట్టం ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 25 శాతం ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలు ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు, మరీ ముఖ్యంగా భద్రాచలం ఏజెన్సీలో నిత్యం సమాజం కోసం శ్రమిస్తూ నాలుగవ స్తంభం లా పనిచేసే జర్నలిస్టుల పిల్లలకు జిల్లా విద్యాశాఖ అధికారి ఇచ్చిన ఆదిదేశాలనుసారం ప్రైవేట్ పాఠశాలలు ఫీజులలో 50% రాయతీ కల్పించాలని, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు ఇచ్చినా కూడా చాలామంది ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో జాతీయ వినియోగదారులు మరియు మానవ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పోరాటాలు తప్పవని ఈ సందర్భంగా తెలియజేశారు

## పాఠశాల విద్యార్థులకు బ్యాగ్ ల పంపిణి




రాజన్న సిరిసిల్ల/ ముస్తాబాద్/ జులై 15(అక్షరం న్యూస్) శ్రీ శంకర విద్యా నిధి పథకం కింద ముస్తాబాద్ లో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేశారు శ్రీ శంకర విద్యా నిధి లో భాగంగా,.వీటిని పంపిణి చేసినట్లు తెలిపారు. కలాడి శ్రీ ఆది శంకర మఠం ఈ కార్యక్రమం నిర్వహించింది, అని, విద్యార్థుల విద్యా కార్యకలాపాలలో వారికి మద్దతు, నిరంతర అభ్యాసాన్ని ప్రోత్సహించడం దీని లక్ష్యం అని తెలిపారుఈ కార్యక్రమం లో బ్రహ్మశ్రీ ఉన్నికృష్ణన్ నంబూత్రి క్షేత్ర ఆచార్య, మాట్ మేనేజర్ శ్రీపద్ శర్మ, మాట్ ప్రధాన పూజారి సతీష్ శర్మ, ముస్తాబాద్ హనుమాన్ ఆలయ ప్రధాన అర్చకుడు రాజేశ్వర శర్మ, అయ్యప్ప దేవాలయం వ్యవస్థాపకుడు రాజు గురుస్వామి, ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



రాజన్న సిరిసిల్ల/ ముస్తాబాద్/జులై-15(అక్షరం న్యూస్)

పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు చెల్లించాలనిముస్తాబాద్ మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల మండల అధ్యక్షురాలు గొట్టి సంతోషి ఆధ్వర్యంలో మండల విద్యాధికారి కార్యాలయం ముందర నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంట కార్మికులకు రావాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని పది రూపాయలతో రెండు రకాల కూరలను వండలేమంటూ గుడ్ల బిల్లులు కూడా రావడం లేదంటూ వారానికి మూడుసార్లు విద్యార్థులకు గ్రుడ్లు రెండు రకాల కూరలు పెట్టాలని ఉపాధ్యాయులు మమ్మల్ని వేధిస్తున్నారంటూ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు, ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులను చెల్లించాలని లేనిపక్షంలో ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు జి సంతోషి దేవలక్ష్మి, రాజవ్వ, పీ లక్ష్మి సత్తవ్వ, ఇందిరా భారతి వెంకటవ్వ లక్ష్మి, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# సభ ఏర్పాట్లను పర్శిలించిన ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి ప్రతినిధి జూలై 15 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణ కేంద్రంలో బుధవారం రోజున ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క గారు శ్రీధర్ బాబు గారు, తుమ్మల నాగేశ్వర్ రావు గార్లు, జిల్లా ప్రజా ప్రతినిధులు మరియు ఇతర నాయకులు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్న సందర్భంగా పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సభ ఏర్పాట్లను మంగళవారం రోజున స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ... బుధవారం రోజున జూనియర్ కాలేజ్ మైదానంలో జరగబోయే కార్యక్రమంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ ఇతర కార్యక్రమాలు ఉన్నందున పెద్దపల్లి నియోజకవర్గం నుండి మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ మరియు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిసి స్టడీ సర్కిల్ ద్వారా పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ




రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై-15(అక్షరం న్యూస్)

రాష్ట్రంలోని బిసి స్టడీ సర్కిళ్లలో గ్రూప్స్, ఆర్ఆర్బి, ఎస్ఎస్సి, బ్యాంకింగ్ రిక్రూట్మెంట్లకు ఫౌండేషన్ కోర్సు ఉచిత కోచింగ్ ప్రోగ్రాం' ను ఆగస్టు 25 నుం 150 రోజుల పాటు నిర్వహించనున్నట్లు రాజన్న సిరిసిల్ల బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకట స్వామి తెలిపారు.అర్హులైన అభ్యర్థులు సంబంధిత వెబ్సైటు ' ద్వారా ఈ నెల 16 నుంచి ఆగస్టు 11 వరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. అభ్యర్థులు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి తల్లిదండ్రుల వార్షికాదాయం గ్రామీణ ప్రాంతంలో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల లోపు కలిగి ఉండాలన్నారు. డిగ్రీ పరీక్షలో అత్యధిక శాతం మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం అభ్యర్థుల ఎంపిక విధానం ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 1000 చొప్పున ఐదు నెలల పాటు స్టైఫండ్ మంజూరు చేస్తారని. మరిన్ని వివరాలకు ఫోన్ 08723- 223004,9381888746లను కార్యాలయ సమయ వేళలో లో సంప్రదించాలన్నారు

# నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరణ

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -15(అక్షరం న్యూస్ )



ముస్తాబాద్ మండలంకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) గా మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పుట్ట లచ్చాలు బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా మండలంలోని సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు నాయకులు సహకరించాలని అన్నారు.ఇంత వరకు ఎంపీడీఓ గా విధులు నిర్వర్తించిన బీర్ల బీరయ్య వీర్నపల్లి మండల ఎంపీడీఓ గా బదిలీ పై వెళ్లారు



# ప్రతి ఒక్క అధికారి విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి









- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రభుత్వ కార్యాలయలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి..
- ప్రభుత్వ సిబ్బందికి తప్పనిసరిగా బయో మెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు..
- క్యాంటీన్ లో టీ త్రాగి, డబ్బులు చెల్లించిన జిల్లా కలెక్టర్..
- సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 15( అక్షరంన్యూస్)

సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రతి ఒక్క అధికారి, ప్రభుత్వ సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్మిక శాఖ, జిల్లా ఖజానా కార్యాలయం, భోజన శాల, కలెక్టరేట్ రెవెన్యూ విభాగం, ముఖ్య ప్రణాళిక అధికారి, ఉపాధి అధికారి, టూరిజం, డిఆర్డీవో, టౌన్ ప్లానింగ్, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, జిల్లా వైద్యారోగ్య శాఖ, భూ సేకరణ విభాగం, ఏడి డ్రగ్స్ కంట్రోల్, ఏడి మైన్స్, భూ సేకరణ, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాలను, రికార్డు రూములను, ఓపెన్ లాంజ్, టాయిలెట్స్, క్యాంటీన్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఉద్యోగుల భోజనశాల గదిలో త్రాగునీరు సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయ తనిఖీ లో భాగంగా విద్యా శాఖ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని వంద శాతం అక్షరాస్యత సాధన దిశగా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ 10వ తరగతి ఓపెన్ స్కూల్ ద్వారా ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టి, సంపూర్ణ అక్షరాస్యత మండలంగా ప్రకటించేలా కార్యాచరణ చేయాలని కలెక్టర్ తెలిపారు.

ఇటుక బట్టిలలో పని చేసే వారి పిల్లలకు తప్పనిసరిగా విద్య అందేలా చూడాలని అన్నారు. ప్రతి శాఖలో సిబ్బంది ఔట్ సోర్సింగ్, డిప్యూటేషన్ అధికారుల హాజరు కూడా బయో మెట్రిక్ ద్వారా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మెడికల్ రియంబర్స్మెంట్ ఫైల్స్ సకాలంలో డిస్పోజ్ చేయాలని అన్నారు. ప్రతి వారం ప్రజావాణి దరఖాస్తుల స్టేటస్ తో పాటు ప్రతి శాఖలోని అధికారులు, సిబ్బంది హాజరు వివరాలు అందించాలని అన్నారు. అధికారులు, సిబ్బంది ముందు అనుమతి లేకుండా గైర్హాజరు కారాదని, వైద్య కారణాలపై సెలవుల్లో ఉన్న



వారి కారణాలు సహేతుకంగా ఉన్నవి లేనివి పరిశీలించాలన్నారు.ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఎక్కువ సమయం ఎదురు చూసేలా చూడవద్దని, వారి దరఖాస్తులను మానవతా దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.కార్యాలయం లోపల ఓపెన్ లాంజ్ లలో పచ్చదనం కొరకు మంచి మొక్కలు నాటాలని, ఆకర్షణీయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యాలయ పరిసరాల్లో ఖాళీ ప్రదేశాల్లో వన మహోత్సవం క్రింద మొక్కలు నాటాలని, గ్యాప్ లన్ని భర్తీచేయాలని కలెక్టర్ అన్నారు.క్యాంటీన్ పరిశీలించి వ్యాపారం ఎలా నడుస్తుంది, ఆర్థికంగా లాభాలు ఉన్నయా అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ లో టీ త్రాగి, కలెక్టర్ స్వయంగా డబ్బులను చెల్లించారు.ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి కే. శ్రీనివాస రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్



## పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక

## బిముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై-15(అక్షరం న్యూస్)

కాంగ్రెస్ పార్టీ అంటే బడుగు బలహీన వర్గాల కు న్యాయం చేసే పార్టీ అని, ఇందిరమ్మ ఇళ్ళను పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు మంగళవారం

ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం పార్టీ శ్రేణుల తో కలసి నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంగత పది సంవత్సరాలలో బీసీల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని, , దేశంలో ఎక్కడ లేని విధంగా ఏకంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ది అన్నారు

ప్రతి పేదవారి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనే బాధ్యతతో రు, 500 కే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం, మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళా మణులను కోటీశ్వరురాలను చేయడమే లక్ష్యంగా వారికి పెట్రోల్ బంకులను బస్సులను అందజేస్తున్నకాంగ్రెస్ పార్టీపై అబద్ధపు ఆరోపణలు చేయడం సరికాదన్నారు

కాలేశ్వరం పేరుతో లక్ష కోట్లు దోచుకుని ప్రవేశపెట్టిన ప్రతి పథకంలో కమిషన్లు మింగిన మీరా మా ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నించేది తోట నీ తాట తీస్తాం జాగ్రత్త అని హెచ్చరించారు.బి ముస్తాబాద్ మండల టిఆర్ఎస్ నాయకులు డబుల్ బెడ్ రూమ్ లు ఐదు ఖాళీగా ఉంటే అవి లబ్ధిదారులకు ఇస్తే ఏవేవో పనికిమాలిన ఆరోపణలు చేస్తున్నారని. గతంలో మీరు పంచిన డబుల్ బెడ్ రూంలో పంచగా ఈ ఐదు డబుల్ బెడ్ రూమ్ లకు ప్రొసీడింగ్స్ ఎందుకు ఇవ్వలేరని ప్రశ్నించారు ఆరోపణలు చేస్తున్న అతని గురించి కలెక్టర్ దృష్టి కి తీసుకెళ్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒంటరి గా ఉన్న అతనికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడం కుదరదు అని రిజెక్ట్ చేయడం జరిగింది అంతేకానీ మాపై ఎవరికి కోపం లేదు మేము పేద ప్రజల పక్షాన నిలబడే వాళ్ళం అన్నారుబిగతం లో

ఇదే డబుల్ బెడ్ రూమ్ పంపిణీలో ఎంతమందిక అర్హులకు మీరు పారదర్శకంగా ఇచ్చారు ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి అన్నారుబి

ఈ సమావేశం లో చీకోడు నామపూర్ మద్దికుంట గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పు రమేష్, గన్నె భాను, దొనుకుల కొండయ్య, మండల ఉపాధ్యక్షులు తాడేపు కొమురయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు శ్రీల ప్రశాంత్ యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ తాళ్ల విజయ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎదునూరి భానుచందర్ సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, కరెడ్ల కొండల్ రెడ్డి చంద్ర మౌళి ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ





రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై-15(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం గూడూరు, పోతుగల్ గ్రామల లో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులు ఐనా జంపల్లి శిరీష, రాగుల పద్మ, గర్నెపల్లి మంజుల, దుబాసి శ్యామల,జిల్లాల మంజుల, జిల్లాల మల్లేశం ల కు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకుల తో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వాళ్లకి, సహాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి విడుదల చేయడంతో, ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.పార్టీలకతీతంగా అనారోగ్యంతో ఉన్న ఎవరైనా, ముఖ్యమంత్రి సహాయనిధి అప్లై చేసుకున్న వారికి వెంటనే, సహాయనిధి విడుదలవుతుందని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డికి, కేకే మహేందర్ రెడ్డికి,, మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు అనమెని రాజు, చాకలి బాబు, నాయకులు మామిండ్ల ఆంజనేయులు, తోట ధర్మేందర్ పుల్లూరి మధు, రమేష్ బాను నర్సిములు, ప్రవీణ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా ఐలయ్య బాధ్యతలు స్వీకరణ



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై-15(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా ఐలయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు,.అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి నూతన ప్రిన్సిపాల్ ను స్వాగతం పలికి పూలే బొకే అందించి శాలువాతో సన్మానం చేశారు. నూతన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.

## రామాయణ బడ్జెట్ నాలువేల కోట్లు

**సంచలన వివరాలు వెల్లడించిన నిర్మాత**

బాలీవుడ్ డైరెక్టర్ నితీశ్ తివారీ రామాయణాన్ని మరోసారి ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్న విషయం తెలిసిందే. 'రామాయణ' పేరుతో ప్రతిష్ఠాత్మకంగా ఇది రూపొందుతోంది. తాజాగా దీని బడ్జెట్‌ను నిర్మాత నమిత్ మల్హోత్రా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఏకంగా రూ.4000 కోట్లతో దీన్ని నిర్మించనున్నట్లు- చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఇప్పటివరకూ ఇంత భారీ బడ్జెట్‌తో భారతీయ సినిమాలు తెరకెక్కలేదన్న నమిత్ 'రామాయణ' చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా ఉందన్నారు. మేం ఈ సినిమా కోసం నిధులు సమకూర్చుకుం టున్నాం. ఎవరి దగ్గరా డబ్బులు తీసుకోవాలని అనుకోవడం లేదు. ఏడు సంవత్సరాల క్రితమే మేం దీని పనులు ప్రారంభించాం. కొవిడ్ తర్వాత దీన్ని ప్రారంభించినప్పుడు ప్రజలు నన్ను పిచ్చివాడిని అనుకున్నారు. ఏ భారతీయ సినిమా కూడా 'రామాయణ' దరిదాపుల్లోకి రాలేదు. రెండు భాగాలు రానున్న ఈ చిత్రాన్ని సుమారు రూ.4000 కోట్లతో రూపొందించనున్నాం. ప్రపంచమంతా ఈ ఇతిహాసాన్ని చూడాలన్న లక్ష్యంతోనే దీన్ని భారీ స్థాయిలో రూపొందిస్తున్నాం. హాలీవుడ్ చిత్రాలకు అయ్యే ఖర్చు కంటే ఇది తక్కువే అని నేను భావిస్తున్నాను. తరాలు మారినా, యుగాలు మారినా రామాయణం ఎప్పటికీ గొప్ప ఇతిహాసమే అని నిర్మాత తెలిపారు. భారతీయ సినిమాపై ప్రపంచం చిన్నచూపు చూసినప్పుడు తాను నిరాశకు గురవుతానన్నారు నమిత్ మల్హోత్రా. 'రామాయణ' ప్రాజెక్ట్‌తో ప్రపంచమంతా భారత్ వైపు చూస్తుందన్నారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా బడ్జెట్‌పై ఎన్నో ఊహాగానాలు వచ్చాయి. రూ.835 కోట్లతో రానుందని టాక్ వినిపించింది. తర్వాత రూ.1600 కోట్లని.. మొదటిభాగం రూ.900 కోట్లతో రానుందని.. రెండోది రూ.700 కోట్లని కథనాలు వెలువడ్డా యి. ఇప్పుడు వాటన్నిటికీ చెక్ పెడుతూ నిర్మాతే అధికారికంగా దీని బడ్జెట్‌ను రివీల్ చేయడం వైరల్‌గా మారింది. ఇక ఇందులో ఈ చిత్రంలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్న విషయం తెలిసిందే.

## ఆయిల్ పామ్ తోటల్లో డ్రిప్ సౌకర్యం యుద్ధ ప్రాతిపదికన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఆగస్టు 15 నాటికి ఆయిల్ పామ్ ప్లాంటేషన్ నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేయాలి..
- కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆయిల్ పామ్ పంట సాగు, డ్రిప్ సౌకర్యం ఏర్పాటుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 15 (అక్షరంన్యూస్)

ఆయిల్ పామ్ తోటల్లో డ్రిప్ సౌకర్యం యుద్ధ ప్రాతిపదికన కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, ఆయిల్ పామ్ సాగు, డ్రిప్ సౌకర్యం ఏర్పాటుపై సంబంధిత అధికారులతో మంగళవారం సాయంత్రం సమీక్షించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి జిల్లాలో ప్రస్తుత సీజన్ లో ఇప్పటి వరకు 4472 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగుకు పరిపాలన అనుమతులు మంజూరు చేసామని, 2522 ఎకరాలలో మొక్కలు నాటితే 931 ఎకరాలలో మాత్రమే డ్రిప్ ఏర్పాటు కావడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఆయిల్ పామ్ సాగుకు మొక్కలు నాటిన తర్వాత డ్రిప్ ఏర్పాటు ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, వారం రోజులలో పురోగతి కనిపించని పక్షంలో వేరే కంపెనీలకు అవకాశం కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆగస్టు 15 నాటికి జిల్లాకు కేటాయించిన నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలని, ఆయిల్ పామ్ ప్లాంటేషన్ తో పాటు డ్రిప్ ఏర్పాటుకు సమాంతరంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.

జిల్లాలో పెరుగుతున్న విస్తీర్ణం అనుగుణంగా ఒకే కంపెనీపై ఆధారపడకుండా పలు కంపెనీల ద్వారా త్వరగా మన రైతుల పొలాల్లో డ్రిప్ సౌకర్యం ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ రైతులకు అవసరం ఉన్న చోట విద్యుత్ లైన్స్ షిఫ్టింగ్ పనులు వేగవంతం చేయాలని అన్నారు. విద్యుత్ లైన్ షిఫ్టింగ్ కోసం రైతులు డబ్బులు చెల్లించిన సత్వరమే పని జరిగేలా చూడాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, హార్టికల్చర్ అధికారిణి అనిత, ఏడిఏ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో పారిశుద్ధ్య నిర్వహణ





- పచ్చదనం పెంపుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- రోడ్లపై ప్రయాణిస్తే స్పష్టంగా వన మహోత్సవం ప్రభావం కనిపించేలా చర్యలు
- అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ పై అధిక శ్రద్ధ వహించాలి..
- బ్లాక్ ప్లాంటేషన్ లో చిన్నపాటి దట్టమైన అడవులను సృష్టించాలి..
- ఆగస్టు మొదటి వారం నాటికి అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ పూర్తి చేయాలి...
- సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ పారిశుద్ధ్య నిర్వహణ..
- కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల పని తీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 15 (అక్షరంన్యూస్)

జిల్లాలోని గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల పనితీరుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి మంగళవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు.వన మహోత్సవం, పారిశుద్ధ్య నిర్వహణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ, త్రాగు నీటి సరఫరా, ఉపాధి హామీ పనులు, ఇందిరా మహిళా డెయిరీ, తదితర అంశాలపై కలెక్టర్ అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో స్థానిక సంస్థలు, మునిసిపాలిటీ ల ఆధ్వర్యంలో పరిపాలన సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు.

వన మహోత్సవం కార్యక్రమం క్రింద అవెన్యూ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్ లపై అధిక శ్రద్ధ పెట్టాలన్నారు. జిల్లాలోని ప్రధాన రోడ్ల వెంబడి మొక్కలు నాటే ఆస్కారం చాలా ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సంవత్సరం అవెన్యూ ప్లాంటేషన్ పంచాయతీ రోడ్డు, ఆర్ అండ్ బీ రోడ్డు, పట్టణాలలో మేయిన్ రోడ్ల వెంబడి పెద్ద ఎత్తున జరగాలని అన్నారు. జిల్లాలో రోడ్డు వైపు పిచ్చి మొక్కలు అధికంగా పెరిగాయని, వీటిని వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్డు వెంబడి ఎత్తైన మొక్కలు నాటాలని అన్నారు. ఆగస్టు నెలలో జిల్లా రోడ్లలో ప్రయాణిస్తుంటే వన మహోత్సవం ప్రభావం స్పష్టంగా తెలిసేలా మార్పు తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రతి మండలంలో బ్లాక్ ప్లాంటేషన్ స్థలాలను ఫైనల్ చేయాలని, మియావాకీ పద్ధతిలో మొక్కలు నాటాలని, ప్రతి మండలంలో అటవీ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు మంచి మొక్కలు నాటాలని చిన్న అడవి లాంటి ప్రాంతాన్ని సృష్టించాలని అన్నారు.

బ్లాక్ ప్లాంటేషన్ లో ముఖ్య అతిథులు పాల్గొనేలా చూడాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ కు రెగ్యులర్ వాటర్ సప్లై ఉండేలా చూడాలని అన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాలలో కూడా 2 ఎకరాలలో అర్బన్ పార్క్ ఏర్పాటుకు స్థలాలను గుర్తించి, అక్కడ ఎటువంటి మొక్కలు నాటాలో ప్రణాళిక సిద్ధం చేసి నివేదిక అందించాలని కలెక్టర్ మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. జిల్లాలో ఆగస్టు మొదటి వారం నాటికి బ్లాక్ ప్లాంటేషన్, రోడ్ల వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ పూర్తి చేయాలని అన్నారు. ప్రతి మండలం పనితీరు పరిశీలించి బాగా పనిచేసిన మండలాలకు గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండటం చాలా కీలకమని అన్నారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా నీరు నిల్వ ఉంటే అక్కడ తప్పనిసరిగా ఆయిల్ బాల్స్ వేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలు, భవిత సెంటర్ పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల స్థానిక సంస్థల అధికారులు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. డెంగ్యూ కేసు నమోదైన పరిసర ప్రాంతాల్లో ఫీవర్ సర్వే చేయాలని, ఆ ప్రాంతంలో మరింత సమర్థవంతంగా పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీకి ప్రభుత్వం అందించే బడ్జెట్, ఆర్థిక సంఘం నిధుల నుంచి అవసరమైన పరికరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుద్ధ్యం, పబ్లిక్ స్పేస్, పచ్చదనం, టౌన్ ప్లానింగ్, స్పోర్ట్స్ పై పట్టణాలలో అధికంగా దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.డిసెంబర్ చివరి నాటికి ఆస్తి పన్ను వసూలు లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఉన్న నీటి కాల్వలో పిచ్చి మొక్కల తొలగింపు, పూడికతీత పనులు ఉపాధి హామి క్రింద యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాట్లలో భాగంగా మధిర నియోజకవర్గం పరిధిలో 5 మండలాల్లో ఉపాధి హామీ పనుల క్రింద క్యాటిల్ షెడ్ ల నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మండలానికి లబ్ధిదారులను పశువుల పంపిణీ కోసం ఎంపిక చేయాలని, మొదటి విడతలో ప్రస్తుతం పశువులు ఉన్న వారిని మాత్రమే ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డైయిరీ అంశంలో ఎక్కడైనా ఎటువంటి పొరపాట్లు చేయాలని చూసినా కఠినంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి మండలంలో జూలై చివరి నాటికి గ్రౌండింగ్ పూర్తి చేయాలని అన్నారు. సమీక్షలో లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూలి అవెన్యూ ప్లాంటేషన్ క్రింద ఎత్తైన మొక్కలు మాత్రమే నాటాలని, ప్రతి మండలంలో అవెన్యూ ప్లాంటేషన్ క్రింద ఎన్ని మొక్కలు నాటుతున్నారు, ఎన్ని అందుబాటులో ఉన్నాయి, ఇంకా ఎన్ని ఎత్తైన మొక్కలు కావాలో ఎంపీడీవోలు రెండు రోజులలో రిపోర్ట్ అందించాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆస్పత్రులలో నమోదయ్యే డెంగ్యూ, మలేరియా కేసుల సమాచారం కూడా స్థానిక సంస్థలకు ప్రతిరోజు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ భవనాల పెండింగ్ ఆస్తి పన్ను వసూలు నోటీసులు జారీ చేయాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం ముగిసిన తర్వాత కన్వర్జెన్స్ సమావేశం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎక్కడా త్రాగునీటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం నేపథ్యంలో నీటి నాణ్యత పరీక్షలను రెట్టింపు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డిఎంహెచ్ఓ డా. కళావతి బాయి, మున్సిపల్ కమీషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609